RNI NO.TELTEL/2023/12249

# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...

విలేకరులు కావలెను
హైదరాబాద్ పల్స్
"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాద్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. • సీనియర్లకు ప్రాధాన్యత కలదు.
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్
Dr. RAHUL KUMAR 9989834020
K. Naveen Kumar 94406 53413

సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 73 | పేజీలు : 08 | శనివారం | 21-03-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.

# అంతా బోగస్...

**తెలంగాణ బడ్జెట్‌పై స్పందించిన హరీశ్ రావు**



- బడ్జెట్ తీవ్రంగా నిరాశపరిచిందన్న హరీశ్ రావు
- సకల జనులకు దక్కింది గుండుసున్నా అని ఎద్దేవా
- అంకెల గారడీ, మాటల గారడీ తప్ప బడ్జెట్‌లో ఏమీలేదని విమర్శలు

2

## ప్రసంగం కొనసాగుతుండగానే...
# బీఆర్ఎస్ వాకౌట్

- చెవిలో పువ్వులు పెట్టుకుని సభలోకి వచ్చిన బీఆర్ఎస్ సభ్యులు
- బడ్జెట్ ప్రసంగం మొదలుకాగానే స్పీకర్ పోడియం వద్దకు వెళ్లిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు
- ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేస్తూ సభ నుంచి వాకౌట్




2

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు వాడీవేడిగా కొనసాగాయి. ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈరోజు అసెంబ్లీలో తన బడ్జెట్ ప్రసంగాన్ని ప్రారంభించగానే.. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ఊహించని రీతిలో నిరసన వ్యక్తం చేసింది. ప్రభుత్వం ప్రజల 'చెవిలో పూలు' పెట్టి మోసం చేస్తోందని అంటూ, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలంతా తమ చెవుల్లో రంగు రంగుల పువ్వులు పెట్టుకుని సభలోకి వచ్చారు....

## భ్రష్టు పట్టించడంలో
# హ్యాట్రిక్ కొట్టింది

*బడ్జెట్ పై బండి సంజయ్*



- అంకెల ఆర్భాటాలు, కేటాయింపుల ప్రగల్భాలు తప్ప ఏమీ లేదన్న బండి సంజయ్
- విద్యకు 16 శాతం నిధులు కావాలంటే 8 శాతమే కేటాయించారన్న బండి సంజయ్
- రెండేళ్లలో దిగిపోయే ప్రభుత్వమే కదా అని ఇష్టారాజ్యంగా అప్పులు చేస్తోందని విమర్శ

## ఆరు గ్యారెంటీలకు
# 50,713 కోట్లు..

### తెలంగాణ బడ్జెట్ పార్ట్ - 3

2

- పాలిటెక్నిక్ కాలేజీల్లో కొత్తగా 15 కోర్సులు
- చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీకి రూ. 400 కోట్లు
- ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ పెట్టే వారి రుణ వడ్డీ కోసం రూ. 350 కోట్లు
- ఆలయాల అభివృద్ధికి రూ. 440 కోట్లు
- హెచ్ఎండీఏ అభివృద్ధికి రూ. 500 కోట్లు

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

2026–27 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర బడ్జెట్ ను తెలంగాణ డిప్యూటీ స్పీకర్, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. రూ 3,24,234 కోట్లతో బడ్జెట్ ను ఆయన ప్రవేశపెట్టారు. రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక న్యాయం అందించడమే తమ లక్ష్యమని ఈ సందర్భంగా మల్లు భట్టి తెలిపారు. బడ్జెట్ వివరాలు:





# ఇక టెన్త్ పరీక్షలు ఉండవు


రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

2

- ఫోన్ ట్యాపింగ్, జీవన్ రెడ్డి వ్యవహారంపై కూడా స్పందించిన ముఖ్యమంత్రి
- ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టులు కొనసాగుతాయన్న ముఖ్యమంత్రి
- విద్యా విధానంలో మార్పులు తెస్తున్నామని వెల్లడి
- జీవన్ రెడ్డి వ్యవహారాన్ని టీపీసీసీ చీఫ్, ఇంఛార్జ్ చూసుకుంటారని స్పష్టీకరణ

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

ఫోన్ ట్యాపింగ్ అరెస్టులు, సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి వ్యవహారం, విద్యా విధానం అంశాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడిన ఆయన, విద్యా విధానంలో కీలక మార్పులు తెస్తున్నామని స్పష్టం చేశారు. ఇక టెన్త్ పరీక్షలు ఉండవని చెప్పారు. నర్సరీ



2

## ఇది నిరుద్యోగులను
# వంచించడమే..

**చంద్రబాబుది పచ్చి మోసం**
**:ఏపీ జాబ్ క్యాలెండర్‌పై షర్మిల ఫైర్**

- ఉగాదికి 10,060 పోస్టులతో జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన ఏపీ ప్రభుత్వం
- ఇది నిరుద్యోగులను మోసం చేయడమేనంటూ తీవ్రంగా విమర్శించిన షర్మిల
- రాష్ట్రంలో 1.80 లక్షల ఖాళీలుంటే పదివేల పోస్టులేంటని ప్రశ్న
- వివిధ శాఖల్లో ఖాళీల భర్తీ హామీ ఏమైందని ప్రభుత్వాన్ని నిలదీత
- ఉద్యోగాలకు వయోపరిమితిని 46 ఏళ్లకు పెంచాలని డిమాండ్

హైదరాబాద్ పల్స్,అమరావతి

ఉగాది పర్వదినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేవలం 10,060 పోస్టులతో క్యాలెండర్ విడుదల చేసి, నిరుద్యోగ యువతను నమ్మించి నయవంచన చేశారని ఆమె ఆరోపించారు. రాష్ట్రంలో లక్షల సంఖ్యలో ఖాళీలుంటే, ప్రభుత్వం ప్రకటించిన పోస్టుల సంఖ్య "ఖాళీలు బారెడు.. నోటిఫికేషన్లు చారెడు" అన్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. ఉగాది రోజున సీఎం చంద్రబాబు 10,060 పోస్టుల

# అదో కాగితపు పులి..పిరికివాళ్లు



2

- ఇరాన్‌తో యుద్ధంలో కలిసి రావడానికి ఇష్టపడడంలేదన్న ట్రంప్
- ఇప్పుడు అధిక చమురు ధరల గురించి ఫిర్యాదు చేస్తున్నారని ఆగ్రహం
- హార్మూజ్ జలసంధిని తెరవడానికి రావడం లేదని విమర్శ
- ఈ పిరికివాళ్లను గుర్తుంచుకుంటామని హెచ్చరిక

## మెడికల్ పీజీ సీట్ల భర్తీపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన యాజమాన్యాలు



2



2

## బడ్జెట్‌తో ప్రజలకు
# ఒరిగింది శూన్యం

- అంకెల గారడీ తప్ప ప్రజలకు ఎలాంటి ప్రయోజనంలేదన్న ప్రశాంత్ రెడ్డి
- అవినీతికి అవకాశం ఉన్న ప్రాజెక్టులకు నిధులు కేటాయించారన్న మాజీ మంత్రి
- ఆరు గ్యారెంటీలకు మంగళం పాడారన్న ప్రశాంత్ రెడ్డి



2

## బడ్జెట్‌లో బీసీల
# గొంతు కోశారు

**20 వేల కోట్ల బడ్జెట్ ఏమైంది?**
**:గంగుల కమలాకర్**

- రాష్ట్ర బడ్జెట్‌లో అంకెల గారడీ తప్ప మరేం లేదన్న గంగుల
- బీసీ ఆత్మగౌరవ భవనాల భూములను లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని మండిపాటు
- కల్యాణ లక్ష్మి కింద తులం బంగారం ఇస్తామని చెప్పి మోసం చేశారని విమర్శ



2

## అప్పు తిరిగివ్వాలని అడగడం ఆత్మహత్యకు ప్రేరేపణ కాదు

- అప్పు తిరిగివ్వాలని అడగడం ఆత్మహత్య ప్రేరేపణ కాదని స్పష్టం చేసిన సుప్రీంకోర్టు
- గుజరాత్‌కు చెందిన వ్యక్తిపై నమోదైన క్రిమినల్ కేసు కొట్టివేత
- సూసైడ్ నోట్‌లో బెదిరింపుల వివరాలు లేవని పేర్కొన్న ధర్మాసనం
- అప్పు తిరిగివ్వమని రుణదాత ఫోన్ చేయడం చట్టబద్ధమైన చర్యేనని వ్యాఖ్య
- గుజరాత్ హైకోర్టు ఉత్తర్వులను పక్కనపెట్టిన సర్వోన్నత న్యాయస్థానం

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన సీఎం



2

# బడ్జెట్‌తో ప్రజలకు ఒరిగింది శూన్యం

మొదటి పేజీ రువాయి

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి స్పందించారు. ఈ బడ్జెట్‌తో ప్రజలకు ఒరిగేది శూన్యమని విమర్శించారు. ఇది అంకెల గారడీ తప్ప ప్రజలకు ఎలాంటి ప్రయోజనంలేదని అన్నారు. ఈ బడ్జెట్ ప్రజలను మోసం చేసేదిగా ఉందని మండిపడ్డారు. మహిళలు, పేదలు, నిరుద్యోగులు, రైతులు ఇలా ఎవరికీ ఉపయోగపడని బడ్జెట్ అన్నారు.ప్రజలకు ఉపయోగపడే పథకాలు, కేటాయింపులు ఒక్కటీ బడ్జెట్‌లో కనిపించలేదని విమర్శించారు. అవినీతికి అవకాశం ఉన్న ప్రాజెక్టులకు భారీ మొత్తంలో నిధులు కేటాయించారని ఆరోపించారు. గత బడ్జెట్ అంచనాలను అందుకోవడంలోనే ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, కానీ ఇప్పుడు మరోసారి అంకెలతో మాయచేసే ప్రయత్నం చేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు.ఈ బడ్జెట్‌లో కూడా ఆరు గ్యారెంటీలకు మంగళం పాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు నెలకు రూ.2,500, తులం బంగారం, వితంతు పెన్షన్ రూ.4 వేలకు పెంచుతామన్న హామీలను నెరవేర్చలేదని అన్నారు. జాబ్ క్యాలెండర్ ప్రస్తావన లేదని అన్నారు. రైతులకు ఇచ్చే రైతు భరోసాను కూడా ఎగ్గొట్టారని విమర్శించారు. ఆచరణ సాధ్యం కాని హామీలతో అధికారంలోకి వచ్చి, ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన అన్నారు.

# బడ్జెట్‌లో బీసీల గొంతు కోశారు

మొదటి పేజీ రువాయి

తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 వార్షిక బడ్జెట్ అంకెల గారడీ తప్ప ఏమీ లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ విమర్శించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడిన ఆయన, ప్రభుత్వం బీసీలను పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. గతంలో బీసీల సంక్షేమానికి పెద్దపీట వేస్తామని చెప్పిన కాంగ్రెస్, ఈ బడ్జెట్‌లో వారిని మోసం చేసిందని ఆరోపించారు.బీసీలకు కేటాయించాల్సిన రూ. 20 వేల కోట్ల బడ్జెట్ ఏమైంది? అని గంగుల ప్రశ్నించారు. కేవలం రూ. 12,511 కోట్లు మాత్రమే కేటాయించి బీసీల గొంతు కోశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేటాయించిన బీసీ ఆత్మగౌరవ భవనాల భూములను ప్రస్తుత ప్రభుత్వం లాక్కునే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు.ప్రభుత్వం అసెంబ్లీ వేదికగా అబద్ధాలు చెబుతోందని గంగుల కమలాకర్ విమర్శించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇచ్చిందని ఇంతకు ముందు ఒక మంత్రి చెప్పారని, ఇప్పుడు మాత్రం కేసీఆర్ హయాంలో కార్డులు ఇవ్వలేదని ప్రభుత్వం చెప్పడం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు. కల్యాణ లక్ష్మి కింద తులం బంగారం ఇస్తామని చెప్పి ఇప్పుడు మొహం చాటేశారని... ఇది ప్రజల చెవిలో పువ్వు పెట్టడమే అని విమర్శించారు.

# అంతా బోగస్...

మొదటి పేజీ రువాయి

బడ్జెట్‌పై బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు స్పందించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తీవ్రంగా నిరాశపరిచిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆరు గ్యారెంటీలకు ఘోరీ కట్టారని విమర్శించారు. అన్ని రంగాలకు మొండిచేయి చూపారని అన్నారు. ఈ బడ్జెట్‌లో సకల జనులకు దక్కింది గుండుసున్నా అని ఎద్దేవా చేశారు.అంకెల గారడీ, మాటల గారడీ తప్ప బడ్జెట్‌లో ఏమీ లేదని అన్నారు. బడ్జెట్ ప్రసంగంలో తెలంగాణ పరిస్థితి బాగా ఉందని చెబుతున్నారని, మరోవైపు మూడేళ్లు కాకుండానే మూడున్నర లక్షల కోట్ల అప్పులు చేశారని విమర్శించారు. ఈ ప్రభుత్వంలో స్కాంలు తప్ప స్కీములు ఏమీ లేవని ఎద్దేవా చేశారు. మేడారం టెండర్లలో అవినీతి జరిగిందని స్వయంగా మంత్రి కుమార్తె ఆరోపణలు చేశారని గుర్తుచేశారు.బడ్జెట్‌ను చూస్తుంటే ఇదో బోగస్ బడ్జెట్ అని అర్థమవుతోందని హరీశ్ రావు విమర్శించారు. గతంలో నిధులు కూడా ఖర్చు చేయని పథకాలకు మళ్లీ నిధులు కేటాయించడమేమిటని ప్రశ్నించారు. పెట్టుబడులు, ఉద్యోగ కల్పనపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేసినా పట్టించుకోలేదని అన్నారు. ఈ ప్రభుత్వానికి టెండర్ల మీద ఉన్న ప్రేమ పేదల మీద లేదని అన్నారు. ఇది కాంగ్రెస్ పరిపాలనా వైఫల్యానికి నిదర్శనమని అన్నారు.వెనుక పిరాయింపు ఎమ్మెల్యేలను కూర్చోబెట్టుకుని భట్టి విక్రమార్క రాజ్యాంగ విలువల గురించి మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. రేవంత్ రెడ్డి తుగ్లక్ పాలన వల్ల రాష్ట్ర అభివృద్ధి పడిపోయిందని అన్నారు. క్యూర్, రేర్, ప్యూర్ పేరుతో హైదరాబాద్‌ను మూడు ముక్కలు చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మూడు ముక్కలాట ఆడుతోందని మండిపడ్డారు. కూల్చడాల మీద ఉన్న ప్రేమ నిర్మించడంపై లేదని హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# భ్రష్టు పట్టించడంలో హ్యాట్రిక్ కొట్టింది

మొదటి పేజీ రువాయి

తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం హ్యాట్రిక్ కొట్టిందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూడో బడ్జెట్ ప్రవేశపెట్టడాన్ని ఉద్దేశించి ఆయన అన్నారు. తెలంగాణ బడ్జెట్‌పై ఆయన స్పందించారు. అంకెల ఆర్భాటాలు, కేటాయింపుల ప్రగల్భాలు తప్ప ఏమీలేదని అన్నారు. ఆదాయాన్ని రాకుండా చేసి, అప్పులకోసం అర్రులు చాచే బడ్జెట్‌గా కనిపిస్తోందని విమర్శించారు.రైతు భరోసా డబ్బులు రెండు విడతలుగా ఎగ్గొట్టినట్లే అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఇప్పటికీ అమలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యకు 16 శాతం నిధులు కేటాయించాలని విద్యా శాఖ కమిషన్ ప్రతిపాదిస్తే కేవలం 8 శాతమే కేటాయించారని అన్నారు. ఆరోగ్యశ్రీ బడ్జెట్‌కు కేటాయింపుల కంటే గత బకాయిలే ఎక్కువగా ఉన్నాయని చురక అంటించారు.దేవాదాయ శాఖకు గత బడ్జెట్‌లో రూ.190 కోట్లు కేటాయిస్తే, ఈసారి ఆ ప్రస్తావన లేదని అన్నారు. పన్నెండేళ్లకు ఒకసారి వచ్చే పుష్కరాలకు కేటాయింపులు తూతూమంత్రంగా ఉన్నాయని ఆయన విమర్శించారు. 56 శాతం బీసీ జనాభాకు నాలుగు శాతం కేటాయింపులు విడ్డూరమని బండి సంజయ్ అన్నారు. రెండేళ్లలో దిగిపోయే ప్రభుత్వమే కదా అని, ఇష్టారాజ్యంగా అప్పులు చేసేందుకు సిద్ధపడ్డట్లుగా ఈ బడ్జెట్ కనిపిస్తోందని మండిపడ్డారు. బీజేపీ అధికారంలోకి వస్తే గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ అప్పుల బాగోతాన్ని బయటకు తీసుకువచ్చి విచారణ చేపడతామని అన్నారు.

ప్రసంగం కొనసాగుతుండగానే...

# బీఆర్ఎస్ వాకౌట్

మొదటి పేజీ రువాయి

బడ్జెట్ ప్రసంగం మొదలవ్వగానే బీఆర్ఎస్ సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు దూసుకెళ్లారు. ఆరు గ్యారంటీలు ఏమయ్యాయి? నిరుద్యోగ భృతి ఎక్కడ? రెండు లక్షల ఉద్యోగాల హామీ ఏమైంది? అంటూ నినాదాలతో సభను హోరెత్తించారు. భట్టి విక్రమార్క ప్రసంగాన్ని అడ్డుకునే ప్రయత్నం చేసిన బీఆర్ఎస్ నేతలు, అనంతరం నిరసనగా సభ నుండి వాకౌట్ చేశారు.సభ నుంచి బయటకు వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు శాసనసభ ఎంట్రీ గేట్ వద్ద బైఠాయించి ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వంపై విమర్శలు సంధించారు. “పెళ్లి చేసుకునే ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామని చెప్పి ఇప్పుడు మొహం చాటేస్తున్నారు. ఇది పేద మహిళలను వంచించడమే“ అని ధ్వజమెత్తారు. రెండు లక్షల ఉద్యోగాల భర్తీ విషయంలో ప్రభుత్వం మాట తప్పిందని, యువతను నట్టేట ముంచిందని ఆరోపించారు. ఈ బడ్జెట్‌లో రైతులు, మహిళలు, నిరుద్యోగులకు కేటాయింపులు నామమాత్రంగానే ఉన్నాయని, ఇది కేవలం అంకెల గారడీ మాత్రమేనని బీఆర్ఎస్ నేతలు విమర్శించారు.

# ఆరు గ్యారెంటీలకు 50,713 కోట్లు..

మొదటి పేజీ రువాయి

ఆరు గ్యారెంటీలకు రూ. 50,713 కోట్లు
సంక్షేమం, అభివృద్ధికి రూ. 1,45,592 కోట్లు
ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ద్వారా ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల కవరేజ్
జూన్ 2 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు
2026-27 ఏడాది పాలిటెక్నిక్ కాలేజీల్లో కొత్తగా 15 కోర్సులు
చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీకి రూ. 400 కోట్లు
దివ్యాంగ విద్యార్థులకు రెట్రో ఫిట్టెడ్ మోటరైజ్డ్ వాహనాల పంపిణీ
వెల్ఫేర్ స్కూల్స్‌లో వసతుల కల్పనకు రూ. 100 కోట్లు
57 పాలిటెక్నిక్ కాలేజీలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్స్‌గా అప్‌గ్రేడేషన్
విద్యాశాఖ పరిధిలోకి స్కిల్ యూనివర్సిటీ
విదేశాల్లో యువతకు ఉపాధి అవకాశాల కోసం కొత్తగా సీఎం ఓవర్సీస్ ఎంప్లాయ్‌మెంట్ కార్యక్రమం
భూ భారతి చట్టం - 2025 అమలు
ఏఐ ఆధారిత ‘భూ మిత్ర’ చాట్‌బాట్ ప్రవేశపెట్టడం
డ్వాక్రా మహిళలకు రూ. 2,500 కోట్ల వడ్డీ లేని రుణాలు
ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ పెట్టే వారి రుణ వడ్డీ కోసం రూ.350 కోట్లు
ఆలయాల అభివృద్ధికి రూ. 440 కోట్లు
హెచ్ఎండీఏ అభివృద్ధికి రూ. 500 కోట్లు
మిషన్ భగీరథ అర్బన్ కు రూ. 500 కోట్లు
క్యూర్ ఏరియా అభివృద్ధికి రూ. 2,654 కోట్లు
పెట్రోల్, డీజీల్ ఆటోలు ప్రభుత్వ ఖర్చుతో ఈవీలుగా మార్పు
కొత్తగా 17 మెడికల్ కాలేజీల నిర్మాణం
షెడ్యూల్ తెగలకు 100 శాతం సబ్సిడీతో సోలార్ పంపుసెట్లు.

# ఇక టెన్త్ పరీక్షలు ఉండవు

మొదటి పేజీ రువాయి

నుంచి 12వ తరగతి వరకు ఒకే విధానం ఉంటుందని, దీనిని ముమ్ముందు అమలుచేస్తామని అన్నారు. మూసీ ప్రక్షాళన ఆగదని, ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. జగిత్యాలకు చెందిన తమ పార్టీ సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి వ్యవహారాన్ని టీపీసీసీ అధ్యక్షుడు, పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ చూసుకుంటారని తెలిపారు.అటు, ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టులు కొనసాగుతాయని తెలిపారు. చట్టప్రకారమే ఈ దర్యాప్తు కొనసాగుతోందని అన్నారు. విద్యావిధానంలో మార్పులు చేస్తున్నామని, ఇక పదో తరగతి బోర్డు పరీక్షలు ఉండబోవని అన్నారు.ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టులు ఏవని విపక్షాలు ప్రశ్నిస్తుండటంపై కూడా ముఖ్యమంత్రి స్పందించారు. విచారణ జరపకుండానే అరెస్టులు చేయలేం కదా అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కోర్టు క్లీన్ చిట్ ఇచ్చిందని హరీశ్ రావు అసత్య ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీశ్ రావుకు సిద్దిపేటకు చెందిన చక్రధర్ కేసులోనే క్లీన్ చిట్ వచ్చిందని తెలిపారు.పదేళ్లు బీఆర్ఎస్ చేసిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తున్నామని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. వాళ్లు చేసిన తప్పులకు చెవిలో పువ్వులు కాదని, వీపుపై బండలు పెట్టాలని అన్నారు. ఫార్ములా ఈ-రేసు కేసులో విచారణకు ఇటీవల కేంద్రం అనుమతి ఇచ్చిందని, ఇప్పటికే అరవింద్ కుమార్‌ను సస్పెండ్ చేశామని అన్నారు.

# అదో కాగితపు పులి..పిరికివాళ్లు

మొదటి పేజీ రువాయి

హర్మూజ్ జలసంధిని తెరవడానికి ముందుకు రావాలని తాను చేసిన విజ్ఞప్తిని నాటో దేశాలు పట్టించుకోకపోవడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నాటో దేశాల వ్యవహారశైలిపై తన ట్రూత్ సోషల్ మీడియా వేదికగా చిందులు వేశారు. అమెరికా లేని ‘నాటో‘ ఓ కాగితపు పులి అని, అమెరికా లేకుండా ఏమీ చేయలేదని మండిపడ్డారు. ఇరాన్‌పై యుద్ధంలో చేరనందుకు, హర్మూజ్ జలసంధిని తెరవడంలో సహకరించనందుకు వారిని గుర్తించుకుంటామని హెచ్చరిక చేశారు.“అమెరికా లేకుండా నాటో ఒక పేపర్ టైగర్ వంటిదే. అణ్వాయుధాలు కలిగిన ఇరాన్‌ను ఆపడానికి జరుగుతున్న యుద్ధంలో వారు చేరడానికి ఇష్టపడటం లేదు. కానీ తక్కువ నష్టంతో మా సైన్యం విజయం సాధించింది. అయినప్పటికీ నాటో దేశాలు ఇప్పుడు తాము చెల్లించవలసి వస్తున్న అధిక చమురు ధరల గురించి ఫిర్యాదు చేస్తున్నారు. కానీ అధిక చమురు ధరలకు కారణమైన హర్మూజ్ జలసంధిని తెరవడానికి నాటో దేశాలు ఇష్టపడటం లేదు. ఒక సాధారణ సైనిక విన్యాసం ద్వారా హర్మూజ్ జలసంధిని తెరవొచ్చు. కానీ సహకరించేందుకు వారు ముందుకు రావడం లేదు. వారు పిరికివాళ్లు, వారిని గుర్తుంచుకుంటాం“ అని ట్రంప్ హెచ్చరించారు.

# ఇది నిరుద్యోగులను వంచించడమే..

మొదటి పేజీ రువాయి

భర్తీకి జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేశారు. మే 15 నుంచి అక్టోబరు వరకు ఈ నియామకాలు పూర్తి చేస్తామని, ఇకపై ప్రతి ఏటా ఉగాదికి క్యాలెండర్ ఇస్తామని ప్రకటించారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామన్న హామీని నెరవేరుస్తామని స్పష్టం చేశారు.అయితే, ప్రభుత్వ ప్రకటనపై షర్మిల ఘాటుగా స్పందించారు. “కొండంత రాగం తీసి కూసంత పాట పాడినట్లు“ కూటమి ప్రభుత్వ తీరు ఉందని విమర్శించారు. జాబ్ క్యాలెండర్ పేరుతో చంద్రబాబు చేసింది పచ్చి మోసమని, ముష్టి 10 వేల పోస్టులకు షెడ్యూల్ ఇచ్చి గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. రెండేళ్లుగా నిరుద్యోగులను ఊరించి చివరకు ఉసూరుమనిపించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వివిధ శాఖల్లోని ఖాళీలపై ఆమె ప్రభుత్వాన్ని నిలదీశారు. “విద్యాశాఖలో 30 వేలు, పోలీస్ శాఖలో 19,999, ఇంజనీరింగ్ విభాగంలో 20 వేలు, పంచాయతీ రాజ్‌లో 26 వేలు, మున్సిపల్ శాఖలో 27 వేలు, రెవెన్యూలో 13 వేలు, వైద్యశాఖలో 26 వేల ఖాళీలను వెంటనే నింపుతామని ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?“ అని షర్మిల ప్రశ్నల వర్షం కురిపించారు.రాష్ట్రంలోని 153 విభాగాల్లో కలిపి 1.80 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, రెండేళ్లకు కలిపి కనీసం 50 వేల ఉద్యోగాలనైనా భర్తీ చేయాల్సి ఉందని ఆమె అన్నారు. 50 లక్షల మంది నిరుద్యోగులున్న రాష్ట్రంలో ఇలాంటి క్యాలెండర్లు కాకుండా భారీ స్థాయిలో ఖాళీలను భర్తీ చేయాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. అలాగే, ప్రతిపక్షంలో ఉండగా ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాల దరఖాస్తుకు వయోపరిమితిని 42 నుంచి 46 ఏళ్లకు పెంచాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. కోచింగ్ సెంటర్లలో లక్షలు ఖర్చు చేసి ఎదురుచూస్తున్న యువతకు న్యాయం చేయాలని షర్మిల డిమాండ్ చేశారు.

# అప్పు తిరిగివ్వాలని అడగడం ఆత్మహత్యకు ప్రేరేపణ కాదు

మొదటి పేజీ రువాయి

అప్పు తిరిగి చెల్లించాలని అడగడం లేదా ఒత్తిడి చేయడం ఆత్మహత్యకు ప్రేరేపించడం కిందకు రాదని సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు వెలువరించింది. కేవలం రుణం తిరిగివ్వాలని డిమాండ్ చేయడాన్ని నేరంగా పరిగణించలేమని స్పష్టం చేసింది. ఈ మేరకు గుజరాత్‌కు చెందిన ఓ వ్యక్తిపై నమోదైన ఆత్మహత్య ప్రేరేపణ కేసును కొట్టివేసింది. ఈ కేసులో గుజరాత్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను తోసిపుచ్చుతూ జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కీలక తీర్పు ఇచ్చింది.

కేసు నేపథ్యం ఏమిటంటే..

గుజరాత్‌లోని మోర్బీ జిల్లాలో ఒక వ్యక్తి ట్రాక్టర్ ట్రాలీ కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. పలువురు అప్పుల వాళ్లు వేధిస్తున్నారని ఆరోపిస్తూ అతను రాసిన సూసైడ్ నోట్ పోలీసులకు లభించింది. ఆ నోట్‌లో తొమ్మిది మంది రుణదాతల పేర్లను పేర్కొన్నాడు. వారిలో ఒకరైన ధీరూభాయ్ నంజీభాయ్ పటేల్ లోత్వాలాపై పోలీసులు ఐపీసీ సెక్షన్ 306 (ఆత్మహత్యకు ప్రేరేపణ), 506(2) (నేరపూరిత బెదిరింపు) కింద కేసు నమోదు చేశారు. మృతుడికి ఆరు నెలల వ్యవధిలో నిందితుడు సుమారు 40 సార్లు ఫోన్ చేసినట్లు కాల్ రికార్డులను ప్రాసిక్యూషన్ ఆధారాలుగా చూపింది. తనపై కేసును కొట్టివేయాలని ధీరూభాయ్ మొదట గుజరాత్ హైకోర్టును ఆశ్రయించగా, అక్కడ ఊరట లభించలేదు. దీంతో ఆయన సుప్రీంకోర్టులో అప్పీల్ చేశారు.

సుప్రీంకోర్టు ఏమంది?

ఈ కేసును విచారించిన సుప్రీం ధర్మాసనం, ప్రాసిక్యూషన్ సమర్పించిన ఆధారాలు ఆత్మహత్య ప్రేరేపణను నిరూపించడానికి సరిపోవని అభిప్రాయపడింది. “సూసైడ్ నోట్‌లో తొమ్మిది మంది పేర్లు ఉన్నప్పటికీ, ఎవరి పాత్ర ఏమిటో స్పష్టంగా లేదు. బెదిరింపుల స్వభావం, అవి ఎప్పుడు, ఎక్కడ జరిగాయనే వివరాలు లేవు. అందరు రుణదాతలను ఒకే గాటన కట్టారు. ఇలాంటి సూసైడ్ నోట్ ఆధారంగా విచారణ జరపడం వృథా ప్రయాస అవుతుంది“ అని ధర్మాసనం పేర్కొంది.అప్పు తిరిగివ్వమని రుణదాత ఫోన్ చేయడం చట్టబద్ధమైన చర్యేనని, కేవలం ఎక్కువసార్లు ఫోన్ చేసినంత మాత్రాన దానిని నేరంగా పరిగణించలేమని స్పష్టం చేసింది. మృతుడిపై శారీరక దాడి లేదా బలవంతం జరిగినట్లు ఎలాంటి ఆధారాలు లేవని కోర్టు గమనించింది. ఈ పరిస్థితుల్లో నిందితుడిపై క్రిమినల్ ప్రొసీడింగ్స్ కొనసాగించడం చట్టాన్ని దుర్వినియోగం చేయడమే అవుతుందని వ్యాఖ్యానించింది. ఈ మేరకు ధీరూభాయ్‌పై నమోదైన ఎఫ్ఐఆర్, తదుపరి చర్యలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన సీఎం

మొదటి పేజీ రువాయి

ఇంటర్నెట్ డెస్క్: పవిత్ర రంజాన్(ఈద్-ఉల్-ఫితర్) పండుగ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదర సోదరీమణులు తమ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులందరితో సంతోషంగా రంజాన్ వేడుకలు నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి అన్నారు. ఉపవాస దీక్షలు, ప్రార్థనలతో ఆధ్యాత్మిక చింతన పెంచుకునే ఈ పండుగ.. సోదరభావాన్ని పెంపొందించాలని ఆకాంక్షించారు. ముస్లింల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, లౌకికవాదానికి పెద్దపీట వేస్తామని ఆయన పేర్కొన్నారు.‘రంజాన్ పండుగ లౌకికవాదానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుంది. ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ ఉద్భవించిన రంజాన్ మాసంలో ముస్లింలు అనుసరించే కఠోర ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్థనలు, జకాత్, ఫిత్రా పేరుతో పేదలకు చేసే దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయి‘ అని రేవంత్ రెడ్డి చెప్పారు. గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక అని, ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందని ఆయన గుర్తుచేశారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా కలిసిమెలిసి సుఖ సంతోషాలతో జీవించేలా అల్లా దువా ఉండాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు

# మెడికల్ పీజీ సీట్ల భర్తీపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన యాజమాన్యాలు

మొదటి పేజీ రువాయి

ఢిల్లీ, మార్చి 20 : తెలుగు రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న మెడికల్ పీజీ సీట్ల భర్తీ వ్యవహారంపై సుప్రీంకోర్టును వైద్య విద్య కళాశాల యాజమాన్యాలు ఆశ్రయించాయి. ఫిబ్రవరి 28వ తేదీతో కౌన్సెలింగ్ ముగిసిందని తెలిపాయి. ఆ తేదీకి ఆంధ్రప్రదేశ్‌లో 246 సీట్లు, తెలంగాణలో 377 పీజీ సీట్లు భర్తీ కాలేదని న్యాయస్థానం దృష్టికి కాలేజీ యాజమాన్యాలు తీసుకువచ్చాయి. వీటిలో ఏపీలో సుమారు 45 కన్వీనర్ కోటా సీట్లు కూడా ఉన్నాయని జస్టిస్ పీఎస్ నర్సింహ, జస్టిస్ అలోక్ అరాథే ధర్మాసనం దృష్టికి యాజమాన్యాల తరపు న్యాయవాదులు తీసుకువచ్చారు. కాలేజీల్లో చేరేందుకు విద్యార్థులు సిద్ధంగా ఉన్నారని, కానీ... గడువు ముగియడంతో కౌన్సెలింగ్ ముగించారని యాజమాన్యాలు ప్రస్తావించాయి.గడువు పెంచాలని ఫిబ్రవరి 28వ తేదీకి ముందే జాతీయ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ)కి సంబంధిత యూనివర్సిటీలు, కాలేజీలు విజ్ఞప్తి చేశాయి. యాజమాన్యాలు విజ్ఞప్తి చేసినా ఎలాంటి సమాధానం రాలేదని కోర్టుకు న్యాయవాదులు చెప్పారు. ఇదే పరిస్థితి తలెత్తితే కర్ణాటక, మహారాష్ట్రల్లో గడువు పెంచారని, కానీ తెలుగు రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు మాత్రం గడువు పెంచేందుకు నిరాకరించాయని న్యాయవాదులు తెలిపారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను కోర్టు ముందు న్యాయవాదులు ఉంచారు. వైద్య విద్య కాలేజీలు దాఖలు చేసిన పిటిషన్‌పై సమాధానం చెప్పాలని ధర్మాసనం తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలను ఆదేశించింది. ఎన్ఎంసీకి పిటిషన్ కాపీలు అందజేయాలని పిటిషనర్ తరపు న్యాయవాది సుప్రీంకోర్టుకి చెప్పారు. అయితే, ఈ కేసు పూర్తి స్థాయి విచారణ సోమవారం (23న) చేపడతామని జస్టిస్ పీఎస్ నర్సింహ ధర్మాసనం తెలిపింది.

# ఇస్నాపూర్‌లో అక్రమ భవనంలో కొత్త స్కూల్...విద్యార్థుల భవిష్యత్తే రిస్క్!

**నిబంధనలు ఉల్లంఘించిన స్కూలు పర్మిషన్‌పై విమర్శలు**

**పటాన్ చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 20 :** ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో నిర్మాణ దశలో ఉన్న భవనంలో నిబంధనలను ఉల్లంఘిస్తూ ప్రారంభిస్తున్న "ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్" యాజమాన్యానికి అధికారులు పర్మిషన్ మంజూరు చేయడం స్థానికుల్లో తీవ్ర విమర్శలకు గురి చేస్తోంది. భవనం పూర్తిగా నిర్మాణం కాకుండానే విద్యార్థుల అడ్మిషన్లు ప్రారంభించడంతో ప్రభుత్వ అనుమతులు పై ప్రశ్నార్థకం నెలకొంది.



**ఇస్నాపూర్ 372 సర్వేలో అక్రమ భవన నిర్మాణం:**

ఇస్నాపూర్ సర్వే నంబర్ 372లో అధికారుల అనుమతి లేకుండానే బిల్డర్ చతురస్త్ర భవనాన్ని నిర్మించాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంకా నిర్మాణ దశలోనే ఉన్న ఆ భవనాన్ని లీజ్‌కు తీసుకొని ప్రైవేట్ స్కూల్ స్థాపించడం స్థానిక నిర్మాణ నియమాలను విప్పుగా ఉల్లంఘించిన ఉదాహరణగా గుర్తిస్తున్నారు."భవనం పూర్తి కాకుండానే స్కూల్ ప్రారంభం"ప్రస్తుతం ఆ భవనం పూర్తిగా నిర్మాణం కాకపోవడమే కాకుండా, రోడ్డు లేకుండా, ప్లేగ్రౌండ్ లేకుండా, ఎమర్జెన్సీ సౌకర్యాలు లేకుండా ఉందని స్థానిక నివాసులు చెబుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో స్కూల్ పర్మిషన్ ఇవ్వడం విద్యార్థుల భద్రతకు ప్రమాదకరంగా మారిందని వాపోతున్నారు.

**లీగల్ వివాదం నడుస్తుండగానే పర్మిషన్ ఎలా?**

అక్రమంగా నిర్మించిన భవనం పై చట్టపరమైన వివాదాలు నడుస్తున్నా, సంబంధిత అధికారులు వెంటనే పర్మిషన్ ఇవ్వడం పై ప్రశ్నలు తెరపైకి వచ్చాయి. ఇలాంటి సందర్భంలో పర్మిషన్ ఇవ్వడం వాటాదారుల భద్రతను ప్రమాదంలో పెట్టే చర్యగా ఉన్నదని ఆందోళన వ్యక్తమవుతోంది. యాజమాన్యం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోంది డీఈవో అనుమతి దొరికిన వెంటనే యథేష్టంగా ప్రచారం చేస్తూ, అడ్మిషన్లు తీసుకుంటున్నామంటూ స్కూల్ యాజమాన్యం బహిరంగంగా ప్రకటనలు ఇస్తోంది. ఇది ప్రాణహితుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నట్లు స్థానికులు విమర్శిస్తున్నారు.



**మున్సిపల్, ఎంఈఓ కార్యాలయాల్లో పిర్యాదులు:**

ఇస్నాపూర్ మున్సిపల్ ఆఫీసులోను, ఎం ఈ ఓ కార్యాలయంలోను ఈ విషయంపై పిర్యాదులు చేసిన మున్సిపల్ కౌన్సిలర్లు మచ్చ కిషోర్ రెడ్డి, ఎల్లకొండ రాహుల్ రెడ్డి, బూరిగారి నరేందర్ రెడ్డి తదుపరి చర్యలను డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన ఈ స్కూల్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు.

**"చర్యలు తీసుకోవాలి" డిమాండ్**

సంబంధిత ఎంఈఓ, డి ఈ ఓ అధికారులు వెంటనే ఈ అక్రమ భవనంలో నెలకొన్న "ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్" పై చర్యలు తీసుకొని, విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని కౌన్సిలర్లుషన్ డిమాండ్ చేశారు. స్థానికులు, తల్లిదండ్రులు కూడా ఈ అంశంపై తీవ్ర ఆందోళనతో ఉన్నారు.

# ప్రజా సంక్షేమానికి దిశానిర్దేశం చేసిన తెలంగాణ బడ్జెట్

**( కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 20, ఆసిఫాబాద్ ప్రతినిధి :** ఆసిఫాబాద్‌లో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌పై డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ స్పందించారు. రూ.3,24,234 కోట్ల భారీ బడ్జెట్ రాష్ట్ర ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా రూపుదిద్దుకుందని పేర్కొన్నారు. అభివృద్ధి మరియు సంక్షేమానికి సమతౌల్యం సాధించే విధంగా బడ్జెట్ రూపొందించబడిందని తెలిపారు.సామాజిక న్యాయం, ఆర్థిక సమానత్వం లక్ష్యంగా పేదలు, బడుగు బలహీన వర్గాలు, రైతులు, యువత, మహిళల అభ్యున్నతికి ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం, మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేటాయింపులు రాష్ట్ర పురోగతికి దోహదపడతాయని తెలిపారు. ఈ బడ్జెట్ ద్వారా సంక్షేమ పథకాలకు పెద్దపీట వేయడంతో పాటు ఉపాధి అవకాశాలు పెంపు, గ్రామీణాభివృద్ధి, సామాజిక భద్రత బలోపేతానికి దిశానిర్దేశం చేశారని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధిని వేగవంతం చేసే కీలక బడ్జెట్‌గా అభివర్ణించారు.

# రాందాస్ చెరువు ఆయకట్టు మరమత్తులకు శంకుస్థాపన్ చేసిన ఎమ్మెల్యే డా. సంజీవరెడ్డి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 20, నారాయణఖేడ్ :** నారాయణఖేడ్ మండల పరిధిలోని నమ్లిమెట్ గ్రామంలోని రాందాస్ చెరువు ఆయకట్టుకు 14 లక్షల రూపాయలతో మరమత్తు పనులకు శుక్రవారం నాడు శంకుస్థాపన చేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ రాందాస్ చెరువు ఆయకట్టు మరమత్తుల వలన చెరువులో నీళ్ళు ఎక్కువ కాలం నిల్వ ఉండి ఆయకట్టు కింద ఉన్న పంట పొలాల సాగుకు ఎంతో ఉపయోగపడుతుందని గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో చెరువుల పేర్ల మీద ఎంతో డబ్బును దోచుకున్నారని ఒక్క చెరువును కూడా గత ప్రభుత్వం బాగు చేయలేదని కానీ మా ప్రభుత్వం మరియు ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో అనేక చెరువుల మరమ్మత్తులు మరియు పూడికలు తీయడం జరుగుతుందని అలాగే హైదరాబాద్ నగర పట్టణ ప్రాంతంలో ఉన్న అనేక చెరువులను టిఆర్ఎస్ ప్రభుత్వం నాయకులు కబ్జాలకు పాల్పడ్డారు వాటిని చెరువులను పునర్జీవనం పోసి పట్టణంలోని చెరువులకు పూర్వ వైభవం తెస్తున్న మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఇరిగేషన్ అధికారులు మరియు గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వార్డు సభ్యులు గ్రామ పెద్దలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


# నవభారత్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే, డా. బాబు జగజీవన్ రామ్ ల విగ్రహావిష్కరణ

**( ముఖ్యఅతిథిగా మంద కృష్ణ మాదిగని ఆహ్వానించిన కమిటీ**




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 20, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :** ఏప్రిల్ 5 న యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం రాజపేట మండల కేంద్రంలో నవభారత్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో పీడిత వర్గాల జీవితాలలో వెలుగులు నింపడానికి తమ జీవితాలు దారపోసిన మహానీయులు మహాత్మా జ్యోతిరావు పూలే, డా. బాబు జగజీవన్ రామ్ ల విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ని నవభారత్ యూత్ కమిటీ సభ్యులు స్థానిక రాజపేట సర్పంచ్ కోయ మధు ఆధ్వర్యంలో హైదరాబాద్ లో కలసి శాలువతో సన్మానించి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, ఎమ్మార్పియస్ రాజపేట మండల అధ్యక్షులు రాంగోళ్ళ శ్రీనివాస్ మాదిగ, వార్డు మెంబర్ దేశపాండ ప్రసాద్,మాదిగ కుల పెద్ద మనిషి పెద్దోళ్ల రవి మాదిగ, నవభారత్ యూత్ కమిటీ అధ్యక్షులు సిరిపంగ కుమార్ మాదిగ, విగ్రహా నిర్మాణ కమిటీ సభ్యులు కోయ కనకయ్య మాదిగ, సగ్గు ఆంజనేయులు మాదిగ, కోయ బాలరాజు మాదిగ, కోయ జాన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# పొట్టిమర్రి వాగులో అధిక నీరు.... రాకపోకలకు అంతరాయం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 20, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :** రాజపేట నుండి యాదగిరిగుట్ట ప్రధాన రోడ్డు మీద ఉన్న పొట్టిమర్రి వాగు లో అధికంగా నీరు వస్తుండడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడినది. మల్లన్న సాగర్ నుంచి తుంగతుర్తి నియోజకవర్గానికి సాగునీరు అందించడానికి నీటిని ఇటీవల విడుదల చేశారు. అయితే పొట్టిమర్రి వాగు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం పనులు ఇటీవలనే మొదలుపెట్టడం ప్రస్తుతం నీరు రావడంతో వేసిన పైపుల మీద నుంచి నీరు ప్రవహించడంతో వాహనదారులకు రాకపోకలకు అంతరాయం ఏర్పడినది. వాహనదారులు రఘునాథపురం మీదుగా, లేదా బేగంపేట మీదుగా రాజపేటకు చేరుకోవాలని పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేశారు దారి మళ్లిస్తున్నారు. ప్రయాణికులు జాగ్రత్తలు పాటించాలని కోరుతున్నారు.

# ఆదిమూలం అంజయ్య దశదిన కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 20, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం కేంద్రానికి చెందిన ఇసియల్ సాక్షి రిపోర్టర్ శ్రీనివాస్ తండ్రి, ఆలేరు ఎమ్మెల్యే పిఆర్వో ఆదిమూలం సురేష్ పెద్దనాన్న, సీనియర్ నాయకులు, భాగవత కళాకారుడు ఆదిమూలం అంజయ్య గుండెపోటుతో మృతిచెందారు. ఈ సందర్భంగా తుర్కపల్లి మండలం కేంద్రంలో నిర్వహించిన దశదినకర్మ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, మేర అంజయ్య నివాసానికి చేరుకుని, వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంజయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# గాయకుడు కొత్తకొండ భాస్కర్ కు సత్కారం

**పేద సామాన్య కుటుంబంలో జన్మించిన వ్యక్తికి అరుదైన గౌరవం**

**అభినందించిన రాజపేట ప్రజానీకం**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 20, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :** రాజపేట మండల కేంద్రానికి చెందిన పేద సామాన్య కుటుంబంలో జన్మించిన కొత్తకొండ భాస్కర్ కు అరుదైన గౌరవం దక్కింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని గుంతకల్ విక్టరీ ఫౌండేషన్ వారు ఈ అవార్డును అందజేసి సత్కరించారు. డాక్టర్ విజయ కుమారి బృందం ఉత్తమ గాయకుడిగా ప్రకటించి ప్రత్యేకంగా సన్మానించారు. ప్రశంసా పత్రం శాలువా పూలమాల జ్ఞాపిక అందజేసి గౌరవించారు. పాటలు పాడాలనే ఉత్సాహం చిన్నతనం నుండి ఉన్న కొత్తకొండ భాస్కర్ స్వతహాగా తన గాత్రాన్ని మెరుగుపరచుకొని అనేక వేదికల పైన ప్రతిభను చాటి ఎందరో గొప్ప గొప్ప వారి మననలు అభిమానం రాజపేట వాసిగా గర్వంగా చెప్పుకునే భాస్కర్ ను అనేకమంది అభినందించారు. అవార్డులతో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# అయాన్ వేదిక్ ను తల్లిదండ్రులను ప్రగతి స్కూల్ యాజమాన్యం ఘన సన్మానం

**నవోదయ ఫలితాల్లో ప్రగతి విద్యార్థి ప్రభంజనం**




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 20, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :** ఈనెల 17వ తేదీన విడుదల చేసిన నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో స్టేట్ 4వ ర్యాంక్ సాధించిన బర్ల అయాన్ వేదిక్ ను తల్లిదండ్రులు రామకృష్ణ విజయలక్ష్మిని ప్రగతి స్కూల్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. భద్రాద్రి కొత్తగూడడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక కు చెందిన విద్యార్థి ఇంత గొప్ప ర్యాంక్ సాధించడం పట్ల గర్వంగా ఉంది అని పాఠశాల కరెస్పాండెంట్ సానికొమ్ము చైతన్య అయాన్ వేదికను కొనియాడారు. అలాగే అతని విజయానికి ప్రోత్సహించిన తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అతను భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటూ మరెన్నో ర్యాంకులు సాధించాలని ఆశీర్వదించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మి ప్రసన్న అయాన్ వేదిక్‌ను కొనియాడుతూ, అతను చదువుపై ఉన్న పట్టుదల, తపన, మా పాఠశాల ఉపాధ్యాయుల కృషి ఈ విజయానికి నాంది అని తెలిపారు. ఈ విజయం అతని కుటుంబానికి, పాఠశాలకు సమాజానికి గౌరవాన్ని తీసుకొచ్చిందని గర్వపడ్డారు. నవోదయ పాఠశాలలో చదవడం గొప్ప అవకాశమని, తాను కూడా నవోదయ పాఠశాల విద్యార్థినని తన జ్ఞాపకాలను ఈ సందర్భంగా పంచుకున్నారు. తదుపరి అయాన్ వేదిక్ మరియు తల్లిదండ్రులను శాలువా, మెమెంటోతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అయాన్ వేదిక్ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీ బాపూజీ రజక సహకార సంఘం అధ్యక్షులుగా మామిడాల బాల మల్లేష్ ఎన్నిక ఏకగ్రీవం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 20, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో శ్రీ బాపూజీ రజక సహకార సంఘం నూతన కమిటీ అధ్యక్షుడిగా మామిడాల బాల మల్లేశం, ఉపాధ్యక్షులుగా మామిడాల అంజయ్య, మామిడాల భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా మామిడాల బాబు, కార్యదర్శిగా మామిడాల భానుచందర్, కోశాధికారిగా మామిడాల సాగర్, సహాయ కార్యదర్శిగా ఏదునూరి భాస్కర్, కులం పెద్ద మనుషులుగా మామిడాల సోమరాజు, బండి బాలరాజు, తోపాటు 15 మంది డైరెక్టర్లుగా ఎన్నుకోవడం జరిగింది.

## బల్ల సుశీల చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన బైరి విశ్వనాథం గౌడ్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 20, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని ఉపాధ్యాయుడు బల్ల వెంకటేష్ మాతృమూర్తి, బల్ల సుశీల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరి విశ్వనాథం గౌడ్, సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్, పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల వేణుగోపాల్, పాపకారి. మాధవ రెడ్డి, ధర్మ గోవర్ధన్ రెడ్డి, యాట యాదేశ్, రమేష్, గంజి హనుమంతు, ఎలగందుల. బాబు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జేపీసీ భువనగిరి డివిజన్ చైర్మన్ గా : ఇంజ మహేష్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 20, రాజపేట :** విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జేపీసీ భువనగిరి డివిజన్ చైర్మన్ గా, యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన ఇంజ మహేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మహేష్ మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులను సర్వీస్ రూల్స్ అమలు చేయాలని, సొసైటీ కార్మికులను ఆర్టిజన్ గా గుర్తించాలని, పిసి రేటు కార్మికులు బిల్లు కలెక్టర్లు, స్పాట్ బిల్లర్లు, ఎస్.పి.ఎం కార్మికులు, జీవో నెంబర్ 11 ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, టీజీ ఎస్పీడీసీఎల్ కంపెనీ కో చైర్మన్, బొక్క పాండర్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా కో చైర్మన్ భాస్కర్ నాయక్, హాజరయ్యారు. కన్వీనర్ గా బొట్ల రమేష్, కో చైర్మన్ గా ఎడ్ల వెంకటేష్, వైస్ చైర్మన్ గా, సాహిని రమేష్ ఎన్నికయ్యారు. ఎన్నికకు సహకరించిన, రాష్ట్ర చైర్మన్, రాష్ట్ర కో చైర్మన్, రాష్ట్ర కో కన్వీనర్ కు, భువనగిరి డివిజన్ ఆర్టిజన్ కార్మికులందరికీ ఇంజ మహేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## రాజపేట మండలంలోని ముగ్గురు కాంగ్రెస్ నాయకులకు జిల్లా కమిటీలో చోటు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 20, రాజపేట :** రాజపేట మండలంలోని ముగ్గురు కాంగ్రెస్ నాయకులకు జిల్లా కమిటీలో చోటు దక్కింది. రాష్ట్ర పార్టీ అధ్యక్షులు విడుదల చేసిన జాబితా ప్రకారం కల్వపల్లి గ్రామానికి చెందిన ఇంజ నరేష్, రాజాపేట కు చెందిన అంకతి బాలయ్యల ను కార్యదర్శులుగా నియమించగా నరసాపురం గ్రామానికి చెందిన నాగిర్తి రాజిరెడ్డి ని జిల్లా పార్టీ ఉపాధ్యక్షులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు

# సీఎం సిద్దిపేట జిల్లా పర్యటనకు ఏర్పాట్లు ముమ్మరం



**హైదరాబాద్ పల్స్ న్యూస్ మార్చ్ 20, సిద్దిపేట:** ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ నెల 22వ తేదీన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నర్మెటలోని పామాయిల్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి వస్తున్న విషయం తెలిసిందే. అదనపు డీజీపీ మహేశ్ భగవత్, ఐజీ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కె.హైమావతి, సిద్ధిపేట సీపీ సాధన రష్మీ పెరుమాళ్, ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి పలువురు అధికారులు ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి పాల్గొనే బహిరంగ సభా ప్రాంగణం, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు, హెలిప్యాడ్ ఏర్పాటు చేసే ప్రదేశాలను పరిశీలించి తగిన సూచనలు చేశారు. ఈ మేరకు ప్రజా పాలనలో రైతు మహోత్సవం నిర్వహిస్తున్న ప్రదేశంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ నిర్వహణకు తగిన ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. పెద్ద సంఖ్యలో రైతులు, ప్రజలు హాజరయ్యే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని పార్కింగ్, రాకపోకలు, భద్రతా ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ యాజమాన్యం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు.

**ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్:**
ఈ కార్యక్రమంలో సిద్ధిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, సిద్ధిపేట రూరల్ సీఐ శ్రీను, రాజగోపాలపేట ఎస్ఐ వివేక్ పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ హైమావతి జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 22వ తేదీన ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా అధికారిక పాసులను జారీ చేయాలని చెప్పారు. హెలిప్యాడ్, ముఖ్యమంత్రి కాన్వాయ్, ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం, స్టాళ్ల సందర్శన, ఫ్యాక్టరీ పైలాన్ ఆవిష్కరణ, వివిధ నిర్మాణాల ప్రారంభోత్సవ శిలాఫలకాలను ఆవిష్కరించి ముఖ్యమంత్రి బహిరంగ సభలో పాల్గొంటారని చెప్పారు. ముఖ్యమంత్రి పర్యటనలో వివిధ స్థాయిల్లో విధులను కేటాయించిన అధికారులు మాత్రమే ఆయా శాఖలకు కేటాయించిన విధులను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలకు సరిపడు మరుగుదొడ్లు, త్రాగునీరు వసతి కల్పించాలని చెప్పారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని, విద్యుత్ సౌకర్యం, సౌండ్ సిస్టం, అంబులెన్స్ లు, ఫైర్ ఇంజన్, వైద్య శిబిరం, పార్కింగ్, విద్యుత్ సరఫరా ఏర్పాట్లు పద్ధతి ప్రకారం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట హుస్నాబాద్ ఆర్డీవోలు సదానందం, రామ్మూర్తి, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ మేనేజర్ శ్రీకాంత్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డిపిఓ రవీందర్, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ధనరాజ్, విద్యుత్, ఆర్ డబ్ల్యూఎస్, ఫుడ్ సేఫ్టీ, వ్యవసాయ, ఉద్యానవన, సమాచార పౌర సంబంధాల శాఖ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మికంగా సందర్శించిన డీఎంహెచ్ఓ బృందం





**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 20, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :** రాజపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా వైద్యాధికారి డాక్టర్ మనోహర్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సుమన్, కళ్యాణ్ బృందం ఆకస్మికంగా సందర్శించారు. ఆస్పత్రిలోని పరిసరాలను రికార్డులను పరిశీలించారు. సిబ్బందితో నేరుగా మాట్లాడి తగు సూచనలు ఇచ్చారు. డాక్టర్ మోసెస్ రాజ్ ద్వారా ఓపి, గర్భిణీలు డెలివరీలు ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆసుపత్రిలో వసతుల వివరాలు ఖాళీల సంఖ్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజపేట పిహెచ్సి డాక్టర్ మోసెస్ రాజ్ తో పాటు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# బడ్జెట్ లో జర్నలిస్టులకు మొండి చెయ్యి, జర్నలిస్టుల పట్ల వివక్ష తగదు

**‹ టీడబ్ల్యూజేఎఫ్ నేత మామిడి సోమయ్య**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 20, రంగారెడ్డి ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వ ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో జర్నలిస్టుల సంక్షేమానికి ఎటువంటి కేటాయింపులు చేయకుండా మొండి చేయి చూపిందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు పెద్ద ఎత్తున బడ్జెట్ కేటాయింపులు చేసిన ప్రభుత్వం జర్నలిస్టులకు సంబంధించి ఎటువంటి ప్రస్తావన చేయకపోవడం, నిధులు కేటాయించకపోవడం అన్యాయమని ఆయన పేర్కొన్నారు. గత రెండేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులను విస్మరించిందని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ ను పూర్తిగా నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటిదాకా చిన్న మధ్యతర పత్రికలకు ఇచ్చిన అడ్వర్టైజ్మెంట్ల బిల్లులు కూడా చెల్లించకపోవడం విచారకరమని అదే విధంగా మీడియా అకాడమీకి బడ్జెట్లో ఏమి చెప్పలేదని ఆయన తెలిపారు. బడ్జెట్ లో నిధులు కేటాయించకుండా జర్నలిస్టుల సంక్షేమ కార్యక్రమాలను ఎలా అమలు చేస్తారని, ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, సంక్షేమ కార్యక్రమాల అంశాలేమీ చెప్పలేదని అన్నారు. ప్రభుత్వం వచ్చిన తరువాత జర్నలిస్టులకు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని, కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు కూడా ఇవ్వలేదని అన్నారు. చనిపోయిన జర్నలిస్టులకు ఇచ్చే ఆర్థిక సహాయం పెంచాలని ఇళ్ల స్థలాలు కేటాయించాలని హెల్త్ కార్డులు ఇవ్వాలని గత రెండేళ్లుగా తాము ప్రభుత్వాన్ని పదేపదే కోరుతున్నప్పటికీ ప్రభుత్వం తమ డిమాండ్లను పెడచెవిన పెడుతూ జర్నలిస్టులను నిర్లక్ష్యం చేస్తుందని ధ్వజమెత్తారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఈ బడ్జెట్ పై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమాజం దృష్టికి తీసుకుపోతున్న మీడియా పట్ల పాలకులు పూర్తి నిర్లక్ష్యం వహించడం సహించరానిదని, తక్షణమే జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల నిరసన తెలియజేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

# పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్ల నిషేధం: కలెక్టర్ ఆదేశాలు




**హైదరాబాద్ పల్స్ న్యూస్ మార్చ్ 20, సంగారెడ్డి ప్రతినిధి:** జిల్లాలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో, పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లను అనుమతించరాదని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య స్పష్టం చేశారు. ఈ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులకు ఆమె ఆదేశాలు జారీ చేశారు. పరీక్షల పారదర్శకత, కట్టుదిట్టమైన నిర్వహణ కోసం అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎవరూ మొబైల్ ఫోన్లు తీసుకురావద్దని, కేంద్ర సిబ్బందితో సహా ఎవరి వద్ద కూడా మొబైల్ ఫోన్లు ఉండకూడదని ఆమె స్పష్టం చేశారు. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చీఫ్ సూపరింటెండెంట్లు, ఎంఈఓలు, డిపార్ట్మెంటల్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ ఈ ఆదేశాలు జారీ చేశారు. పరీక్ష ప్రారంభానికి ముందు ప్రతి హాలును క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాల పర్యవేక్షణ, ఫ్లయింగ్ స్క్వాడ్ల ద్వారా నిరంతర తనిఖీలు జరుగుతున్నాయని తెలిపారు. ఎలాంటి సంఘటనలకైనా చీఫ్ సూపరింటెండెంట్, ఎంఈఓలే బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. సబ్జెక్ట్ టీచర్లను క్లరికల్ పనులకు కాకుండా, వారి స్థానంలో ఎస్జీటీ కేడర్ ఉపాధ్యాయులను నియమించాలని ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో ప్రశ్నాపత్రాలు, ఆన్సర్ షీట్లను సురక్షితంగా తరలించాలని సూచించారు.

# ఈ నెల 22 న సీఎం రేవంత్ రెడ్డి నర్మెట్ట రాక

**( రూ 9 వేల కోట్ల రైతు భరోసా నిధుల విడుదల.**
**( రైతు సదస్సును విజయవంతం చేద్దాం**
**( సిసి రోడ్డుకు శంకుస్థాపన చేసిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి**




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 20, సిద్దిపేట జిల్లా:** నర్మెట్ట లోని ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని సీఎం రేవంత్ రెడ్డి ఈ నెల 22వ తేదీన ప్రారంభించి రైతులకు అంకితం చేయనున్నట్లు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూశీకుంట నర్సారెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం వర్గల్ మండలం అంబర్ పేటలో సర్పంచ్ భాగ్యలక్ష్మి కుమార్ యాదవ్ తో కలిసి సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. సిద్దిపేట జిల్లాతో పాటు సమీప ప్రాంతాల అన్నదాతలు ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయగా, ఫ్యాక్టరీ ప్రారంభంతో వారు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న సమస్యకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. రైతు సంబరాల సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టగా, నియోజకవర్గం నుండి రైతులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. అయితే అదే రోజున సీఎం రేవంత్ రెడ్డి రూ 9 వేల కోట్లు రైతు భరోసా నిధులు విడుదల చేయనున్నట్లు చెప్పారు. రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వరితో పాటు ఆయిల్ ఫామ్ పంట సాగుకు అన్ని రకాలుగా ప్రోత్సహిస్తూ సబ్సిడీలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల మెప్పు పొందుతున్నట్లు గుర్తు చేశారు. గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి అడిగిన అభివృద్ధి పథకాలు, నిధులు మంజూరి చేస్తుండగా, అర్హులైన ప్రతి పేదకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు కేటాయిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గ గ్రామాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని రూ 5 కోట్ల 41 లక్షల వ్యయంతో సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణశీ చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలను పేదలశీదరికి చేర్చుతుండగా, వాటిని సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ మోహన్, మండల పార్టీ మాజీ అధ్యక్షులు సదానంద రెడ్డి, కాంగ్రెస్ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు వెంకటేష్, మాజీ ఎంపీటీసీ నీల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మోటకొండూరు మండల కేంద్రంలో
# నిషేధిత ఇళ్లపై అపోహలు సృష్టిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 20, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఏ రోజు మండల కేంద్రం గురించి గాని మండలం గురించి గానీ పట్టించుకోక మండల కేంద్రంలోని 950 సర్వే నెంబర్ లో గల ఇళ్లపై హైడ్రా ప్రయోగిస్తారని అసత్య ఆరోపణలు చేస్తూ ప్రజల మధ్య లేనిపోని అపోహలు సృష్టిస్తూ ప్రజలను భయ బ్రాంతులకు గురి చేస్తున్నారు సాక్షాత్తు అసెంబ్లీ లో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రొహిబిషన్ గురించి ప్రస్తావించి గ్రామ కంఠంలో ఇల్లు నిర్మించికున్న వారందరికీ పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది మరియు స్థానిక (ఆర్డీఓ) ప్రభుత్వ అధికారులు కూడా ఇట్టి ప్రొబిషన్ విషయమై ఎటువంటి అపోహలు చెందవద్దని ప్రజలకు వివరణ కూడా ఇవ్వడం జరిగింది. ఈ మధ్యకాలంలో మాల్గడ్డ చౌరస్తా నందు భూముల విలువలు మరియు ప్లాట్ల విలువలు విపరీతంగా పెరిగినందున జీర్ణించుకొని బి ఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు చేసి 950 సర్వే నెంబర్లు గల ఇండ్లను కూలగొడతారని అసత్య ప్రచారాలు చేసి ప్రజల మధ్య అపోహలు సృష్టించి ప్లాట్ల మార్కెట్ విలువను రియల్ ఎస్టేట్ రంగాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారు.ఈమధ్య జరిగిన స్థానిక ఎలక్షన్లలో మండలంలోని మెజార్టీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకొని అభివృద్ధిలో ముందుకు దూసుకపోతున్న మండలాన్ని చూసి తట్టుకోలేక పట్టుమని పదిమంది లేని బిఆర్ఎస్ నాయకులు ధర్నాలు చేయడం సిగ్గుచేటు అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ కొంత మోహన్ రెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు నెమ్మాని సుబ్రహ్మణ్యం, జిల్లా నాయకులు భూమండ్ల శ్రీనివాస్, సర్పంచ్ ల ఫోరం జిల్లా అధ్యక్షుడు కొప్పుల వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ బుగ్గ శ్రీశైలం, పట్టణ అధ్యక్షులు బుగ్గ కొమురయ్య, మాజీ ఉపసర్పంచ్ రేగు శ్రీనివాస్, సీనియర్ నాయకులు పేరబోయిన కార్తీక్, బాల్ద వెంకటేష్, భూమండల ఇస్తారి, కొరటికశీటీ శ్రీధర్ గౌడ్, మోతే మల్లేష్, వస్పరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# టిప్పర్ లారీ బైక్ ను ఢీకొట్టడంతో ఒక్కరు అక్కడికక్కడే మృతి





**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 20, సంగారెడ్డి ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా ముంబై జాతీయ రహదారిపై ఇస్నాపూర్ లగ్దారం మధ్యలో బుధవారం ఘోరమైన రోడ్డు ప్రమాదం జరిగింది. ఉగాది పండుగ సందర్భంగా మనోహర్, శోభ దంపతులు బైక్ పై సొంత గ్రామామైన సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండల్ హత్నూర్ గ్రామానికి వెళుతుండగా వెనుక నుండి అతివేగంగా వస్తున్న టిప్పర్ లారీ నెంబర్ టీజీ 15 యు 1387 అనే నెంబర్ గల వాహనం అతివేగంగా నడపడం వల్ల ముందు వెళ్తున్నా బైక్ ను ఢీకొట్టడంతో ఈ ఘోర ప్రమాదం జరిగింది. బైక్ పై ఉన్న శోభా కు బలమైన గాయాలు అయినందున అక్కడికక్కడే మృతి చెందింది. అక్కడ ఉన్న ప్రజలు 108 వాహనానికి కాల్ చేసి పటాన్చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## నవతెలంగాణ రిపోర్టర్ అరె నరసింహులు ను
# పరామర్శించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 20, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం తిరుమలాపురం గ్రామానికి చెందిన నవతెలంగాణ సీనియర్ రిపోర్టర్ అరె నరసింహులు రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య పరామర్శించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి ఐలయ్య తో కలిసి బాధితుడిని పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్, సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు చాడ భాస్కర్ రెడ్డి, తిర్మలాపూర్ గ్రామ పెద్దలు నాయకులు వివిధ గ్రామాల సర్పంచ్ లు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# మెడిసిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో బసంతపురంలో ఉచిత వైద్య శిబిరం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 20, రాజపేట :** రాజపేట మండలం బసంతపురం గ్రామంలో ఎంబీఆర్ ఫౌండేషన్ ద్వారా మెడిసిటీ హాస్పిటల్ మేడ్చల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామస్తుల రక్త నమూనాల పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి టాబ్లెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మెండు రత్నమాల సత్తిరెడ్డి, ఉప సర్పంచ్,వార్డ్ సభ్యులు, ఎంబీఆర్ ఫౌండేషన్ చైర్మన్ మెండు భాస్కర్ రెడ్డి, అధ్యక్షుడు గంధమల బాలకృష్ణ, మెండు ఉపేందర్ రెడ్డి, మెండు సాయి రెడ్డి, వడ్లకొండ మహేష్ బాబు, వడ్లకొండ శివ, ముల్కలపల్లి సాయి, గుండ్లపల్లి శ్రీనివాస్, గుండ్లపల్లి వినయ్, మెండు మహేందర్ రెడ్డి, మెండు మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రుద్రారం శ్రీ గణేష్ దేవస్థానంలో హుండీ లెక్కింపు..రూ. 27.93 లక్షల ఆదాయం

### ఈవో లావణ్య, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రంగారావు ఆధ్వర్యంలో



**పటాన్చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 20 :** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రసిద్ధ రుద్రారం గణేష్ గడ్డ శ్రీ గణేష్ దేవస్థానంలో శుక్రవారం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రంగారావు ఆధ్వర్యంలో, ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) లావణ్య, చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి సమక్షంలో లెక్కింపు జరిగింది.గత 86 రోజుల కాలానికి సంబంధించిన హుండీ లెక్కింపును భక్తుల సహకారంతో చేపట్టగా మొత్తం రూ. 27,93,564 ఆదాయం వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఇందులో జనరల్ హుండీ ద్వారా రూ. 26,44,922, అన్నదాన హుండీ ద్వారా రూ. 1,48,642 సమకూరినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఈవో లావణ్య మాట్లాడుతూ, భక్తులు సమర్పించిన ఈ నిధులను ఆలయ అభివృద్ధి పనులు, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు వినియోగిస్తామని పేర్కొన్నారు. గతంతో పోలిస్తే ఈసారి భక్తుల రద్దీ గణనీయంగా పెరిగిందని, ఎక్కువ మంది భక్తులు ఆలయాన్ని దర్శించి తమ మొక్కులు చెల్లించుకోవడం వల్లే ఆదాయం పెరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు జె. సంతోష్, కమిటీ సభ్యులు చంద్రశేఖర్, జగదీష్, సతీష్, అయ్యప్ప, ఈశ్వర్, శివ కేశవ సేవా సమితి సభ్యులు, అధికారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు రక్షణ చట్టం రాష్ట్ర మహాసభలు

**మహా సభల పోస్టర్లు విడుదల చేసిన జిల్లా అధ్యక్షులు ప్రవీణ్**
**అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు**




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 20, ఆసిఫాబాద్ ప్రతినిధి :** కొమురం భీం అసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండల కేంద్రంలో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 ఐదవ రాష్ట్ర మహాసభ కరపత్రాలను జిల్లా అధ్యక్షులు వంగరి ప్రవీణ్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ మార్చి 24, 2026 వ తేదీన సూర్యాపేట జిల్లా లో నిర్వహించే సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ ఐదవ రాష్ట్ర మహాసభకు ఆర్టిఐ కార్యకర్తలు, సొసైటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమాచార హక్కు చట్టం దరఖాస్తుదారులు, ఆర్టిఐ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి విస్తృతంగా చర్చించి, అట్టి సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం మరియు అధికారుల వద్దకు తీసుకువెళ్లి, రాష్ట్రంలో సమాచార హక్కు చట్టం మరింత బలోపేతంగా అమలు కావడానికి నిర్వహించాల్సిన కార్యక్రమాల గురించి కృషి చేయడానికి దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిప్పిరి. చరణ్ దాస్, భీమేష్, సమీర్, హరీష్, ప్రశాంత్, జిల్లా గంగన్న పాల్గొన్నారు.

# బడ్జెట్ ఆమోదం లేకుండా వేల కోట్ల రూపాయలు ఖర్చు

## శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ కు ఫిర్యాదు చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 20, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలో 2014 నుండి 2024 వరకు శాసనసభ ఆమోదం లేకుండా వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిన విషయం పై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ లకు ఫిర్యాదు చేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 204(3) ప్రకారం, శాసనసభ ఆమోదం లేకుండా కన్సాలిడేటెడ్ ఫండ్ నుంచి నిధులు ఉపసంహరించుకోవడం పూర్తిగా చట్ట విరుద్ధమని, అయినప్పటికీ గత పదేళ్లుగా ప్రభుత్వం ఈ నియమాలను ఉల్లంఘిస్తూ బడ్జెట్ వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదికలను ఉదహరిస్తూ మల్లన్న పలు కీలక అంశాలను ప్రస్తావించారు. 2014-15 నుండి 2018-19 మధ్య ₹4,650.99 కోట్ల అదనపు ఖర్చు శాసనసభ ఆమోదం లేకుండా జరిగింది, ఇది ఇప్పటికీ రెగ్యులరైజ్ కాలేదనీ లేఖలో పేర్కొన్నారు. 2018-19లో ₹29,133.69 కోట్లు అదనంగా ఖర్చు చేయగా,2019-20లో రికార్డు స్థాయిలో ₹47,896.44 కోట్లు అధికంగా ఖర్చు చేసి ఆర్థిక క్రమశిక్షణను పూర్తిగా దెబ్బతీశారనీ తెలిపారు. ఇదే కాకుండా, బడ్జెట్‌లో కేటాయింపులు లేకపోయినా (జీరో కేటాయింపు) వివిధ పథకాల పేరిట భారీగా నిధులు మళ్లించారని ఆరోపించారు. 2015-16లో ఎంజీఎన్ఆర్ఈజీఏ కు ₹350 కోట్లు, దావత్-ఎ-ఇఫ్తార్‌కు ₹14 కోట్లు, 2017-18లో ఉదయ్ రుణాల వడ్డీకి ₹708.22 కోట్లు, 2018-19లో ఎస్సి కార్పొరేషన్‌కు ₹1,500 కోట్లు, ట్రైకార్ కు ₹900 కోట్లు, 2019-20లో కోవిడ్ పేరిట ₹1,186.57 కోట్లు, 2023-24లో హెచ్ఎమ్‌డబ్ల్యూఎస్ & ఎస్‌బికు ₹1,913.91 కోట్లు, ఉదయ్ బాండ్స్‌కు ₹892.29 కోట్లు ఈ విధంగా శాసనసభకు తెలియజేయకుండా ప్రజాధనాన్ని ఖర్చు చేయడం రాజ్యాంగ విరుద్ధమని, ఇది శాసనసభ అధికారాలను అవమానించే చర్య అని మల్లన్న అన్నారు. ఈ అంశంపై తక్షణమే విచారణ జరిపి, ఆర్థిక శాఖ అధికారులను సభ ముందు హాజరు పరచాలని, రాజ్యాంగ ఉల్లంఘనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఈ వ్యవహారాన్ని "బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్" కింద పరిగణించి చర్యలు చేపట్టాలని చైర్మన్‌ను కోరారు. ప్రజాధనాన్ని ఇష్టారాజ్యంగా ఖర్చు చేసే పరిస్థితికి అడ్డుకట్ట వేయాలని, శాసనసభ గౌరవాన్ని కాపాడాలని మల్లన్న కోరారు.





## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చెసిన నమిల మహేందర్ గౌడ్

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 20, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :** రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ శుక్రవారం రాత్రి రంజాన్ పండుగ పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షులు తయ్యాబలి మిగిలిన ముస్లిం సోదరులు, రాజపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, డాక్టర్ చింతల రవి దంపతులు, పుంటికూర మహేష్, రేగు సిద్ధులు గోలనుకొండ బిక్షపతి, ఆంజనేయులు, పొట్టబత్తిని వెంకటేశం తదితరులు ఉన్నారు.



## యాదగిర్గుట్ట లో నేటి నుండి వాలీబాల్ టోర్నమెంటు క్రీడలు ప్రారంభం


**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 20, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :** యాదగిరిగుట్ట మండల కేంద్రంలో భగత్ సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంటు క్రీడలు శనివారం నుండి సోమవారం వరకు నిర్వహించడం జరుగుతుంది. శనివారం రోజు క్రీడలు ప్రారంభమవుతాయి గ్రౌండ్ సిద్ధం చేయడం జరిగింది అని క్రీడాకారులు పాల్గొనలని విజ్ఞప్తి చెసారు ఇట్టి క్రీడలను ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ప్రారంభిస్తారు అదేవిధంగా స్థానిక మున్సిపల్ చైర్పర్సన్ గుండ్లపల్లిపల్లి వాణి భరత్ గౌడ్, అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మేంద్ర, స్థానిక సిఐ భాస్కర్ రావు, సిపిఐ యాదాద్రి జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోదా శ్రీరాములు, జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లెం కృష్ణ, మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మ, అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పేరబోయిన మహేందర్, సిపిఐ మండల కార్యదర్శి కలేపల్లి మహేందర్, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు వీరబోయిన పెంటయ్య, యాదగిరిగుట్ట పట్టణ సిపిఐ కార్యదర్శి మున్సిపల్ కౌన్సిలర్ బబ్బురి శ్రీధర్, పట్టణ సహాయ కార్యదర్శి పేర బోయిన బంగారి, అఖిల భారత యువజన సమాఖ్య మండల ప్రధాన కార్యదర్శి కంబాల వెంకటేష్ పాల్గొన్నారు.




### ఇజ్రాయెల్‌కు 'మిస్సైల్ సర్‌ప్రైజ్'

# ఇస్తామని చెప్పి... తానే బలైపోయాడు!

ఇజ్రాయెల్‌కు 'మిస్సైల్ సర్‌ప్రైజ్' ఇస్తామని హెచ్చరించిన ఇరాన్ ఉన్నతాధికారి ఒకరు, ఆ మాటలు చెప్పిన కొన్ని గంటలకే శత్రువుల దాడిలో ప్రాణాలు కోల్పోయారు. ఈ అనూహ్య పరిణామం మధ్యప్రాచ్యంలో తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది.ఇరాన్ ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) అధికార ప్రతినిధి, బ్రిగేడియర్ జనరల్ అలీ మహమ్మద్ నయీనీ, అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన వైమానిక దాడిలో మరణించారు. ఆయన మరణాన్ని ఐఆర్‌జీసీ ధృవీకరించింది. ఇది 'నీచమైన, పిరికిపంద ఉగ్రదాడి' అని అభివర్ణించింది.మరణానికి కొద్ది గంటల ముందు నయీనీ ఇజ్రాయెల్, అమెరికాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "మా మిస్సైల్ పరిశ్రమ అత్యున్నత స్థాయికి చేరుకుంది. శత్రువుకు ఊహించని సర్‌ప్రైజ్‌లు రాబోతున్నాయి. యుద్ధం సాగేకొద్దీ అవి మరింత తీవ్రంగా మారతాయి" అని ఆయన హెచ్చరించారు. ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులను తయారు చేయలేదని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు చేసిన వ్యాఖ్యలను ఆయన ఎగతాళి చేశారు.ఈ ప్రకటనలు మీడియాలో వచ్చిన కొన్ని గంటలకే, తెల్లవారుజామున జరిగిన వైమానిక దాడిలో నయీనీ మరణించినట్లు ఐడీఎఫ్ ప్రకటించడం గమనార్హం. గత మూడు వారాలుగా మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఫిబ్రవరి 28 నుంచి అమెరికా-ఇజ్రాయెల్ దళాలు ఇరాన్‌పై దాడులు చేస్తున్నాయి. ఇరాన్ అణ్వస్త్ర, క్షిపణి సామర్థ్యాలను 'ధూళి, బూడిద'గా మారుస్తామని నెతన్యాహు ఇటీవల హెచ్చరించారు. ఈ నేపథ్యంలో నయీనీ వ్యాఖ్యలు, ఆ తర్వాత ఆయన మరణం ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఈ సంఘటనతో ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ కూటమి మధ్య వైరం మరింత ముదిరినట్లయింది.



## చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద శర్మ కు పండిత సత్కారం




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 20, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :** రాజపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ వద్ద ఉగాది పర్వదినం పురస్కరించుకొని సర్పంచి కోయ మధు పాలకవర్గ సభ్యులు గ్రామ పెద్దలు పండిత సత్కారం చేశారు. ఈ సందర్భంగా శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద శర్మ ను ప్రత్యేకంగా శాలువా పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కోయ మధు, ఉప సర్పంచ్ నమిల కేదారి, బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్, మదర్ డైరీ డైరెక్టర్ సంధిల భాస్కర్ గౌడ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నర్సింలు, ఆడెపు శ్రీశైలం, రేగు సిద్ధులు, దాచేపల్లి శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ దాచేపల్లి రాజు, కాయితి బాల్ రెడ్డి, బిర్రు సురేష్ ఎక్కడ దేవి శ్రీహరి, యువకులు గ్రామ పెద్దలు నాయకులు పాల్గొన్నారు.

## నర్సాపురం గ్రామంలో అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 20, రాజపేట :** రాజపేట మండలం నర్సాపురం గ్రామంలో నూతనంగా అంగన్వాడి స్కూలు భవన నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎమ్మ శిరీష నాగరాజు, గ్రామ కార్యదర్శి దండే లక్ష్మణ్, ఉప సర్పంచ్ నారాపాక కరుణాకర్, పాలకవర్గ సభ్యులు మాజీ జడ్పిటిసి నాగిర్తిరాజి రెడ్డి, గ్రామ సిబ్బంది, గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు

## రంజాన్ ఏర్పాట్ల ను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ తంగెళ్లపల్లి శ్రీవాణి రవికుమార్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 20, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :** భువనగిరి పట్టణంలొ ఈద్ -ఉల్ ఫితర్ రంజాన్ పండుగ సందర్భంగా నమాజ్ చదవడానికి ఈద్గా లొ ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఆర్డీఓ భూపాల్ రెడ్డి, తహసీల్దార్ జగన్, మున్సిపాలిటీ కమిషనర్ రామలింగం, మున్సిపల్ చైర్ పర్సన్ తాంగేళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



## శ్రీరామ నవమి వేడుకలకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రికి ఆలయ కమిటీ ఆహ్వానం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 20, సిద్ధిపేట:**
సిద్ధిపేట జిల్లా రూరల్ మండలంలోని కేసీఆర్ స్వగ్రామం చింతమడకలో ఈ నెల 25, 27న జరిగే శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి నూతన ధ్వజ స్తంభ ప్రతిష్ట మరియు శ్రీరామ నవమి వేడుకలకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ని ఆలయ కమిటీ ఆహ్వానించింది. ఈ మేరకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్వకుంట్ల వంశీధర్ రావు ఆధ్వర్యంలో ఆలయ కమిటీ ప్రతినిధులు ఆకుల రామ గౌడ్, పెండల గణేష్, బైరి నర్సింహా రెడ్డి, వాతం శివ, పడకండి విశ్వనాథం, ఎల్లప్పగారి పోచయ్య తదితరులు శుక్రవారం ఎర్రవెల్లి నివాసంలో కేసీఆర్ ని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

## తెలంగాణ బడ్జెట్‌ను స్వాగతించిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ



తెలంగాణ బడ్జెట్‌పై ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ స్పందించారు. ఈ బడ్జెట్ రైతులు, సంక్షేమం, సమగ్ర అభివృద్ధిపై దృష్టి సారించిందని అన్నారు. మైనారిటీల సంక్షేమానికి రూ.3,769 కోట్లు కేటాయించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇది సమ్మిళిత వృద్ధిపట్ల ప్రభుత్వం నిబద్ధతను ప్రతిబింబిస్తుందని ఆయన అన్నారు. మైనారిటీల కోసం గత సంవత్సరం బడ్జెట్‌లో కంటే ఈసారి రూ.178 కోట్లు అధికంగా కేటాయించారని ప్రశంసించారు.మైనారిటీ మహిళలకు 10,000 కుట్టు మిషన్ల పంపిణీ, 4,655 మంది మైనారిటీ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ వంటి కార్యక్రమాలు ఆర్థిక స్వావలంభనకు తోడ్పడుతాయని పేర్కొన్నారు. మైనారిటీ వర్గాల ఉపాధి అవకాశాలను ఇవి మెరుగుపరుస్తాయని ఆయన తెలిపారు. ఈ బడ్జెట్‌లో మైనారిటీల విద్య, వ్యాపారాల అభివృద్ధి, ఆర్థిక స్వావలంభనకు ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు.

## భర్త హత్య... కొడుక్కి జీవితఖైదు పడేలా చేసిన తల్లి



ఉత్తరప్రదేశ్‌లోని బరేలీలో జరిగిన ఒక హత్య కేసులో, తల్లి ఇచ్చిన సాక్ష్యం ఆధారంగా ఆమె కొడుకుకు కింది కోర్టు యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. భూమి విషయంలో జరిగిన గొడవ కారణంగా ఛత్రపాల్ అనే నిందితుడు గత సంవత్సరం ఏప్రిల్ 11న తన తండ్రిపై కొడవలితో దాడి చేశాడు. అతనిని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మరణించాడు. ఈ కేసులో తల్లి సాక్ష్యం చెప్పగా, కొడుకుకు శిక్ష పడింది.ఈ హత్య కేసు విచారణ సమయంలో నిందితుడైన ఛత్రపాల్ తల్లి, సోదరుడితో సహా ఏడుగురు సాక్షులను ప్రాసిక్యూషన్ తరఫున కోర్టులో ప్రవేశపెట్టారు. తన భర్త హత్య కేసులో ఆ మహిళ తన కుమారుడికి వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పింది.తన భర్తను చంపింది కుమారుడేనని చెప్పింది. కుమారుడి ముఖాన్ని కూడా చూడాలనుకోవడం లేదని కోర్టులో పేర్కొంది. ఆధారాలు, సాక్ష్యాలను పరిశీలించిన ట్రయల్ కోర్టు నిందితుడు ఛత్రపాల్‌కు జీవిత ఖైదుతో పాటు లక్ష రూపాయల జరిమానా విధించింది. నేర నిర్ధారణ కావడంలో తల్లి సాక్ష్యం కీలకంగా మారినట్లు తెలిపింది.

# పాకిస్తాన్ 'డెడ్ లైన్'.. వణుకుతున్న ఐఎస్ఐ అగ్రనేతలు!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 20, వెబ్ డెస్క్:**
పాకిస్తాన్‌ను శాసిస్తున్న రెండు అత్యంత శక్తివంతమైన శక్తులు.. ఆ దేశ సైన్యం, గూఢచారి విభాగం ఐఎస్ఐ మధ్య ఇప్పుడు 'కోల్డ్ వార్' పతాక స్థాయికి చేరింది. సరిహద్దుల్లో వరుస వైఫల్యాలు, అంతర్గతంగా పెరుగుతున్న ఉగ్రదాడులు పాక్ భద్రతా కోటను బద్ధలు కొడుతుంటే, ఇప్పుడు ఆ నెపం ఒకరిపై ఒకరు నెట్టుకుంటూ వ్యవస్థల మధ్య యుద్ధం మొదలైంది.మార్చి 20, 2026 నాటికి అందిన సమాచారం ప్రకారం, ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్ ఐఎస్ఐ పనితీరుపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, ఏ క్షణమైనా ఆ సంస్థలో భారీ ప్రక్షాళన జరగవచ్చని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. నిఘా వైఫల్యాల వల్ల పాక్ జవాన్లు భారీగా ప్రాణాలను కోల్పోతుండటంతో మునీర్ తన సహనాన్ని కోల్పోయినట్లు తెలుస్తోంది.

**మునీర్ ఆగ్రహం.. ఐఎస్ఐలో వణుకు..**
ఇటీవల జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ అధికారులకు 'షాక్ ట్రీట్‌మెంట్' ఇచ్చినట్లు సమాచారం. "గ్రౌండ్ రిపోర్ట్స్ చూపండి.. లేదంటే మీ పదవులను వదులుకోండి" అంటూ ఆయన నేరుగా ఐఎస్ఐ, మిలటరీ ఇంటెలిజెన్స్ అధికారులను హెచ్చరించినట్లు తెలుస్తోంది. పశ్చిమ సరిహద్దులో అఫ్ఘనిస్థాన్‌తో దాదాపు యుద్ధ వాతావరణం నెలకొన్నా, బలోచిస్తాన్‌లో తిరుగుబాటు మళ్లీ చెలరేగుతున్నా.. ఐఎస్ఐ ముందస్తు సమాచారం ఇవ్వడంలో ఘోరంగా విఫలమైందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా టీటీపీ ఉగ్రవాదులు సైన్యం కదలికలను అడ్డుకోవడానికి చెక్‌పోస్టులు కూడా ఏర్పాటు చేయడం పాక్ నిఘా వ్యవస్థ పనితీరును వెక్కిరిస్తోంది.

లక్ష్యం తప్పిన దాడులు – పౌర మారణహోమం..
అఫ్ఘనిస్థాన్ సరిహద్దుల్లో పాకిస్తాన్ నిర్వహిస్తున్న సైనిక చర్యలు కూడా ఎదురుదెబ్బలు తింటున్నాయి. అగ్రశ్రేణి ఉగ్రవాద నాయకులను మట్టుబెట్టడంలో విఫలమవడమే కాకుండా, పాక్ జరిపిన దాడులు సామాన్య పౌరుల ప్రాణాలు తీస్తున్నాయి. ఈ వారం ప్రారంభంలో కాబూల్‌లోని ఒక డ్రగ్ పునరావాస ఆసుపత్రిపై పాక్ వైమానిక దాడులు జరగడం అంతర్జాతీయంగా కలకలం రేపింది. ఈ ఘటనలో సుమారు 400 మంది




అమాయక పౌరులు మరణించడం పాకిస్తాన్‌ను ఆత్మరక్షణలో పడేసింది.

**చితికిపోతున్న వ్యవస్థ.. అనిశ్చితిలో భవిష్యత్తు..**
ఒకవైపు సరిహద్దు ఉద్రిక్తతలు, మరోవైపు అంతర్గత తిరుగుబాట్లు.. వీటి మధ్య సమన్వయం కోల్పోయిన పాక్ నిఘా యంత్రాంగం తీవ్ర ఒత్తిడిలో కొట్టుమిట్టాడుతోంది. ఆర్మీ చీఫ్ హెచ్చరికలు ఐఎస్ఐలోని సీనియర్ అధికారులకు మింగుడుపడటం లేదు. త్వరలోనే కీలక పదవుల నుంచి తమను తొలగిస్తారనే భయం వారిలో అసంతృప్తిని పెంచుతోంది. మునీర్ తన పట్టు బిగించాలని చూస్తుంటే, క్షేత్రస్థాయిలో వైఫల్యాలు ఆయన నాయకత్వానికే సవాలుగా మారుతున్నాయి. మొత్తానికి, పాకిస్తాన్ చరిత్రలోనే అత్యంత దారుణమైన భద్రతా సంక్షోభం మరియు అంతర్గత వ్యవస్థల ఘర్షణ ఆ దేశాన్ని వినాశనం వైపు నడిపిస్తున్నట్లు కనిపిస్తోంది.

# అల్-అక్సా మసీదు క్లోజ్..శిథిలాల సాక్షిగా 'ఈద్' ప్రార్థనలు

హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 20, వెబ్ డెస్క్:
పవిత్ర రంజాన్ ముగింపు వేళ జెరూసలేం వీధులు భక్తి భావంతో కాకుండా, బాంబుల మోతతో దద్దరిల్లాయి. అల్-అక్సా మసీదు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒక విషాదకరమైన చారిత్రక ఘట్టం నమోదైంది. 1967 అరబ్-ఇజ్రాయెల్ యుద్ధం తర్వాత, మళ్ళీ ఇన్నేళ్లకు మొదటిసారి అల్-అక్సా మసీదులో ఈద్-అల్-ఫితర్ ప్రార్థనలు నిర్వహించకుండా ఇజ్రాయెల్ దళాలు పూర్తిస్థాయిలో అడ్డుకున్నాయి.మసీదు తలుపులు మూసివేయడంతో, కనీసం ఆ పవిత్ర స్థలానికి అత్యంత సమీప పాయింట్‌కు చేరుకుని ప్రార్థనలు చేసుకోవాలనుకున్న వేలాది మంది పాలస్తీనియన్లపై ఇజ్రాయెల్ పోలీసులు విచక్షణారహితంగా విరుచుకుపడ్డారు. ఆక్రమిత జెరూసలేంలోని బాబ్ అల్-సహీరా ప్రాంతం వద్ద భక్తులు ప్రార్థనల కోసం గుమిగూడగా, ఇజ్రాయెల్ పోలీసులు వారిని అడ్డుకున్నారు. భక్తులను చెల్లాచెదురు చేసేందుకు పోలీసులు 'స్టన్ గ్రెనేడ్ల'ను (మనుషులను తాత్కాలికంగా దిగ్భ్రమకు గురిచేసే బాంబులు), టియర్ గ్యాస్ ప్రయోగించడంతో అక్కడ యుద్ధ వాతావరణం నెలకొంది.పవిత్రమైన ఈద్ పండుగ రోజున ప్రార్థనలు చేసుకోనివ్వకుండా తమను అణచివేయడంపై పాలస్తీనియన్లు కన్నీరు మునిగవుతున్నారు. అల్-అక్సాను పూర్తిగా మూసివేయడం అనేది గత ఐదు దశాబ్దాలలో ఎప్పుడూ జరగలేదని, ఇది ఒక చారిత్రక అణచివేత అని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు."గత 21 రోజులుగా ఈ పవిత్ర మసీదు నిరంతరాయంగా మూతపడటం, ఆక్రమిత తూర్పు జెరూసలేంలో తీవ్ర ఉద్రిక్తతలకు దారితీస్తోంది. ఇది కేవలం భద్రతా పరమైన చర్య కాదని, మత స్వేచ్ఛపై జరుగుతున్న ప్రత్యక్ష దాడి అని జెరూసలేం గవర్నరేట్ తీవ్రంగా ఖండించింది. శుక్రవారం నాడు వేలాది మంది పాలస్తీనియన్లు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేసుకునేందుకు తరలిరాగా, ఇజ్రాయెల్ భద్రతా దళాలు వారిని లోపలికి అనుమతించకుండా నిలిపివేశాయి. దీంతో దిక్కుతోచని భక్తులు మసీదు గేట్ల వద్ద, డమాస్కస్ గేట్ సమీప వీధుల్లోనే చాపలు పరుచుకుని అల్లాహ్‌ను స్మరిస్తూ ప్రార్థనలు చేశారు. అనంతరం అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

అల్-అక్సా మసీదు: వేల ఏళ్ల చరిత్ర.. మరువలేని ప్రాముఖ్యత:
అల్-అక్సా మసీదు కేవలం ఒక కట్టడం కాదు, ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లింల ఆరాధ్య దైవాల సన్నిధి. దీని చారిత్రక మరియు ఆధ్యాత్మిక ప్రాముఖ్యత అపారమైనది. ముస్లింలు మక్కా వైపు తిరిగి ప్రార్థనలు చేయడం ప్రారంభించకముందు, ప్రవక్త ముహమ్మద్ కాలంలో ఈ అల్-అక్సా మసీదు వైపు తిరిగే ప్రార్థనలు చేసేవారు. అందుకే దీనిని 'మొదటి ఖిబ్లా'గా పిలుస్తారు.

ప్రవక్త మిరాజ్ ప్రయాణం..
ఇస్లాం విశ్వాసం ప్రకారం, ప్రవక్త ముహమ్మద్ ఒకే రాత్రి మక్కా నుంచి జెరూసలేంకు




ప్రయాణించి (ఇస్రా), అల్-అక్సా మసీదు నుండే స్వర్గా రోహణ (మిరాజ్) చేశారని నమ్ముతారు. ఈ కారణంగా మక్కా, మదీనా తర్వాత ముస్లింలకు ఇది మూడవ అత్యంత పవిత్రమైన ప్రదేశం.

యూదులకు పవిత్రం (టెంపుల్ మౌంట్):
ఇదే ప్రాంతం యూదులకు కూడా అత్యంత పవిత్రమైనది. దీనిని వారు 'టెంపుల్ మౌంట్' అని పిలుస్తారు. బైబిల్‌లో పేర్కొన్న మొదటి రెండు యూదు దేవాలయాలు ఇక్కడే ఉండేవని వారి నమ్మకం.

నాగరికతల నిలయం..
7వ శతాబ్దంలో ఉమయ్యద్ ఖలీఫాల కాలంలో నిర్మించబడిన ఈ మసీదు, శతాబ్దాలుగా అనేక యుద్ధాలను, ఆక్రమణలను చూసింది. సిలువ యుద్ధాల సమయంలో ఇది ఒక ప్యాలెస్‌గా, చర్చిగా కూడా వాడబడింది. చివరకు సలావుద్దీన్ అయ్యూబీ దీనిని తిరిగి ముస్లింల ఆధీనంలోకి తెచ్చారు.

యుద్ధం.. విశ్వాసాన్ని ఆపలేదు..
నేడు అల్-అక్సా మసీదు చుట్టూ జరుగుతున్న ఆంక్షలు కేవలం ఒక భూభాగ వివాదం మాత్రమే కాదు, అది కోట్ల మంది మతపరమైన మనోభావాలతో ముడిపడి ఉన్న అంశం. మసీదును ఇస్లామిక్ పరిసరాల నుంచి వేరుచేసి కొత్త వాస్తవాలను రుద్దాలని చూస్తున్నారని పాలస్తీనియన్లు ఆందోళన చెందుతున్నారు. యుద్ధం ఏదైనా, ఆంక్షలు ఎన్నైనా విశ్వాసాన్ని ఆపలేవని గేట్ల వద్ద మోకరించిన భక్తులు నిరూపిస్తున్నారు.

# ఓ ఇన్ ఫ్లుయెన్సర్ చేసిన రీల్ కు ప్రధాని మోదీ రిప్లయ్... అందులో ఏముందంటే...!

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం ఓ సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్ చేసిన సరదా విజ్ఞప్తికి స్పందించారు. ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, చక్కెర వాడకాన్ని తగ్గించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సోషల్ మీడియా కంటెంట్ క్రియేటర్ యువరాజ్ దువా పోస్ట్ చేసిన ఓ ఇన్‌స్టాగ్రామ్ రీల్‌ను ప్రధాని తన స్టోరీలో పంచుకున్నారు.వివరాల్లోకి వెళితే, యువరాజ్ దువా తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ సరదా రీల్ చేశారు. తన తండ్రి ఎక్కువగా స్వీట్లు తింటున్నారని, ఆయనకు ఎంత చెప్పినా వినడం లేదని, కానీ ప్రధాని మోదీ మాటలకు ఆయన ఎంతో విలువిస్తారని పేర్కొన్నారు. "మోదీజీ, ఒక చిన్న విన్నపం. మీరు తదుపరి 'మన్ కీ బాత్' కార్యక్రమంలో చక్కెర వాడకం గురించి మాట్లాడితే, మా నాన్న స్వీట్లు తినడం తగ్గించవచ్చు. మేం చెబితే మాత్రం జిలేబీలు తినడం మానడం లేదు" అని దువా ఆ వీడియోలో హాస్యభరితంగా కోరారు.ఈ రీల్‌కు ప్రధాని మోదీ స్పందించారు. దువా రీల్‌ను తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేస్తూ, "నేను ఆయన తండ్రినే కాదు, ప్రతి ఒక్కరినీ కోరుతున్నాను. చక్కెర వాడకాన్ని తగ్గించుకోండి, ఆరోగ్యంగా ఉండండి, సంతోషంగా జీవించండి!" అని సందేశం రాశారు. దీనితో పాటు, అధిక చక్కెర వినియోగం వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు, ఊబకాయం ముప్పు గురించి వివరిస్తూ ఓ గ్రాఫిక్‌ను కూడా పంచుకున్నారు. ఫిట్‌గా ఉండేందుకు యోగా చేయాలని సూచించారు.యువతకు సంబంధించిన అంశాలపై ఢిల్లీ కేంద్రంగా యువరాజ్ దువా చేసే కంటెంట్ సోషల్ మీడియాలో బాగా ప్రాచుర్యం పొందింది. తాజాగా ప్రధాని మోదీ ఆయన విజ్ఞప్తికి స్పందించిన తీరు, ఆరోగ్య సందేశం ఇవ్వడంపై నెటిజన్ల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి








## ‘ధురంధర్ 2‘పై టాలీవుడ్ హీరోల ప్రశంసలు.. ప్రకాశ్ రాజ్ సెటైర్

విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్ మరోసారి తన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు. ఇటీవల విడుదలైన బాలీవుడ్ చిత్రం ‘ధురంధర్ ది రివెంజ్‘ను దక్షిణాది స్టార్ హీరోలు ప్రశంసించడంపై ఆయన పరోక్షంగా అనుమానం వ్యక్తం చేశారు. ఈ ప్రశంసల వెనుక ఉన్నది నిజమైన అభిమానమేనా, లేక ఇతర ‘బాధ్యతలు‘ కూడా ఉన్నాయా? అనే అర్థం వచ్చేలా ఆయన కామెంట్ చేశారు.వివరాల్లోకి వెళితే... రణ్‌వీర్ సింగ్ హీరోగా ఆదిత్య ధర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ స్పై థ్రిల్లర్ నిన్న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన విషయం తెలిసిందే. సినిమాకు మంచి స్పందన వచ్చింది. ఈ క్రమంలో అల్లు అర్జున్, మహేశ్ బాబు, జూనియర్ ఎన్టీఆర్, విజయ్ దేవరకొండ వంటి పలువురు దక్షిణాది అగ్ర తారలు సోషల్ మీడియా వేదికగా ప్రశంసలు కురిపించారు.ఈ నేపథ్యంలో ఓ సోషల్ మీడియా యూజర్.. “నలుగురు పెద్ద సౌత్ స్టార్లు ‘ధురంధర్‘ను పొగిడారు. ఒక్క బాలీవుడ్ సెలబ్రిటీ అయినా ఈ సినిమా గురించి మాట్లాడారా?“ అని ప్రశ్నిస్తూ ఒక పోస్ట్ పెట్టారు. ఈ పోస్టుపై స్పందించిన ప్రకాశ్ రాజ్.. “ఈ ‘బాధ్యతల‘ సంకేతాలు దక్షిణాదికి కూడా పాకుతున్నాయి.. చజస్ట్ఆస్కింగ్“ అని కామెంట్ చేశారు.

## ఆ యాక్సిడెంట్ నా జీవితాన్ని తలకిందులు చేసింది

‘ఆషికీ‘ ఫేమ్ అను అగర్వాల్



బాలీవుడ్ బ్లాక్ బస్టర్ ‘ఆషికీ’ సినిమాతో ఓవర్ నైట్ స్టార్‌గా మారిన నటి అను అగర్వాల్. మోడల్‌గానూ ఎంతో గుర్తింపు పొందారు. 1999లో తన జీవితాన్ని మార్చేసిన ఘోర రోడ్డు ప్రమాదం గురించి తాజాగా ఆమె సోషల్ మీడియాలో భావోద్వేగ పోస్ట్ పెట్టారు. ఆ ప్రమాదం తన ముఖంపై, ఆరోగ్యంపై ఎంతటి ప్రభావం చూపిందో, సుదీర్ఘకాలం పాటు సాగిన తన కోలుకునే ప్రయాణం గురించి ఆమె వివరించారు.“ప్రజలు నా ముఖం గురించే మాట్లాడారు. కానీ దెబ్బతిన్నది ముఖం మాత్రమే కాదు, నా శరీరం మొత్తం తీవ్రంగా ప్రభావితమైంది. నేను చాలా బాధ అనుభవించాను“ అని అను తన పోస్ట్‌లో పేర్కొన్నారు. “సంపూర్ణ ఓర్పు, అంగీకారం, సంతోషంతో నన్ను నేను బాగుచేసుకోవడానికి అంకితమయ్యాను. శరీరం మొత్తం దెబ్బతినడంతో, కోలుకోవడానికి చాలా సమయం పట్టింది“ అని ఆమె తెలిపారు.“యోగా, క్రమశిక్షణ, ఓపిక, మైండ్‌ఫుల్ లివింగ్, దైవశక్తిపై నమ్మకం వంటివే నన్ను అద్భుతంగా కోలుకునేలా చేశాయి. ప్రకృతితో మమేకమవడం, ముఖ్యంగా నవరాత్రుల సమయం నా ఆరోగ్యం మెరుగుపడటానికి చాలా సహాయపడింది. నా సంపూర్ణ స్వస్థతకు ఇదే పునాది“ అంటూ ఆమె కృతజ్ఞతలు తెలిపారు.1990లో మ్యూజికల్ బ్లాక్‌బస్టర్ ‘ఆషికీ‘తో అను అగర్వాల్ ఓవర్ నైట్ సెన్సేషన్‌గా మారారు. ఈ సినిమా భారీ విజయంతో ఆమె ‘ఆషికీ గర్ల్‘గా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందారు. ఆ తర్వాత ‘కింగ్ అంకుల్‘, ‘రిటర్న్ ఆఫ్ జువెల్ థీఫ్‘ తిరుడా తిరుడా (తెలుగులో దొంగ దొంగ) వంటి చిత్రాలలో నటించారు.కానీ 1999లో జరిగిన కారు ప్రమాదం ఆమె జీవితాన్ని పూర్తిగా మార్చేసింది. ఈ ప్రమాదంలో ఆమె కొన్ని వారాల పాటు కోమాలో ఉన్నారు. ఈ ఘటన తర్వాత ఆమె పూర్తిగా నటనకు, వెండితెరకు దూరమయ్యారు. చాలా సంవత్సరాలుగా ప్రజల కంటికి కనిపించకుండా ఉన్న అను, ఇటీవలి కాలంలో సోషల్ మీడియాలో చురుగ్గా ఉంటూ ఆరోగ్యం, ఆధ్యాత్మికత, సంపూర్ణ జీవనశైలి వంటి అంశాలపై తన అభిప్రాయాలను పంచుకుంటున్నారు.



## నేను తెలంగాణ కోడలిని.. నా ఫ్యామిలీని జాగ్రత్తగా చూసుకోండి

### గద్దర్ అవార్డుల వేడుకలో రష్మిక భావోద్వేగం

పద్నాలుగేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత తెలంగాణ ప్రభుత్వం ‘గద్దర్ సినీ పురస్కారాల‘ పేరుతో పునఃప్రారంభించిన సినీ అవార్డుల వేడుక వరుసగా రెండో ఏడాది కూడా అత్యంత వైభవంగా జరిగింది. ఉగాది పర్వదినం సందర్భంగా నిర్వహించిన ఈ వేడుకలో టాలీవుడ్ నటి రష్మిక మందన్న ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ‘గర్ల్ ఫ్రెండ్‘ చిత్రంలో తన అద్భుత నటనకు గాను ఆమె ఉత్తమ నటిగా అవార్డును అందుకుంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్న అనంతరం రష్మిక ప్రసంగిస్తూ భావోద్వేగానికి గురయింది. “గతంలో నా నటనపై ఎన్నో విమర్శలు వచ్చాయి. సోషల్ మీడియాలో తీవ్రమైన ట్రోల్స్ ఎదుర్కొన్నాను. కానీ ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం నా ప్రతిభను గుర్తించి, ఈ గౌరవాన్ని అందించడం నాపై ఉన్న బాధ్యతను పెంచింది. ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోవడం నా జీవితంలో మర్చిపోలేని అనుభూతి“ అని ఆమె పేర్కొంది.ఇటీవల టాలీవుడ్ సెన్సేషన్ విజయ్ దేవరకొండను వివాహం చేసుకున్న రష్మిక, తన ప్రసంగంలో చేసిన వ్యాఖ్యలు అందరి హృదయాలను హత్తుకున్నాయి. “ఇప్పటివరకు నన్ను మీ ఇంటి ఆడబిడ్డలా, కూతురిలా ఆదరించారు. కానీ ఇప్పుడు నేను తెలంగాణ కోడలిగా మీ ముందుకు వచ్చాను. నా ఫ్యామిలీని (దేవరకొండ కుటుంబం) మీరందరూ జాగ్రత్తగా చూసుకోండి“ అని ఆమె అనగానే సభా ప్రాంగణం మొత్తం హర్షధ్వానాలతో మారుమోగిపోయింది. రష్మిక మాటలకు గ్యాలరీలో ఉన్న విజయ్ దేవరకొండ తల్లి కూడా భావోద్వేగానికి గురి కావడం అక్కడున్న వారిని కదిలించింది.

## రాజకీయాల్లో చిరంజీవి సీనియర్.. సినిమాల్లో జూనియర్: కమల్ హాసన్

ప్రముఖ నటుడు, మక్కల్ నీది మయ్యం పార్టీ అధినేత కమల్ హాసన్, మెగాస్టార్ చిరంజీవిని తన సోదరుడిగా అభివర్ణిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లో చిరంజీవి తనకంటే సీనియర్ అని, సినిమాలలో మాత్రం జూనియర్ అని సరదాగా వ్యాఖ్యానించి సభలో నవ్వులు పూయించారు. హైదరాబాద్‌లో జరిగిన తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ 2025 కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ వేదికపై కమల్ హాసన్ ప్రతిష్ఠాత్మక పైడి జైరాజ్ ఫిల్మ్ అవార్డును తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, నటుడు నాగార్జున చేతుల మీదుగా అందుకున్నారు. అలాగే ప్రముఖ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావుకు ప్రకటించిన బీఎన్ రెడ్డి అవార్డును ఆయన తరఫున స్వీకరించారు.అవార్డు స్వీకరించిన అనంతరం కమల్ హాసన్ మాట్లాడుతూ, ప్రేక్షకుల మధ్య కూర్చున్న చిరంజీవిని ఉద్దేశించి, “చిరంజీవి గారు, నేను సోదరులం. ఆయన రాజకీయాల్లో నాకు సీనియర్, సినిమాలలో నాకు జూనియర్. మేమిద్దరం 70వ దశకంలోనే కథానాయకులుగా మారాం“ అని అన్నారు. తెలుగు నటీనటులంతా తన కుటుంబ సభ్యులేనని, గతంలో చెన్నైలో ఉన్న పరిశ్రమ ఇప్పుడు హైదరాబాద్‌కు ఇల్లు మారిందని, తన దృష్టిలో మాత్రం ఇదంతా ఒకే పరిశ్రమ అని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా కమల్ హాసన్ ముఖ్యమంత్రిని ఉద్దేశించి ఒక విజ్ఞప్తి చేశారు. “ఇకపై టాలీవుడ్, బాలీవుడ్, కోలీవుడ్, శాండిల్‌వుడ్ వంటి హద్దులు వద్దు. మనదంతా ఒకే సినిమా, అదే ఇండియన్ సినిమా. ఈ ప్రాంతీయ సరిహద్దులను చెరిపేసే గొప్ప కార్యక్రమాన్ని మీరు ప్రారంభించారు. దీనికి మేము సంపూర్ణ మద్దతు ఇస్తాం. భవిష్యత్ తరాలను ముందుకు నడిపే ఈ పల్లకీకి మా భుజాలను అందిస్తాం“ అని కమల్ హాసన్ అన్నారు.విప్లవ కవి గద్దర్ పేరు మీద ఈ అవార్డులను ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. “గద్దర్ గారి పేరు మీద ఈ అవార్డును నెలకొల్పడం చాలా సంతోషంగా ఉంది. ఆయనకున్న లక్షలాది మంది అభిమానుల్లో నేనూ ఒకడిని“ అని కమల్ పేర్కొన్నారు. తాను ఏఎన్నార్ గారి ‘శ్రీమంతుడు‘ చిత్రానికి అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేయడానికి తొలిసారి హైదరాబాద్ వచ్చానని గుర్తు చేసుకున్నారు.తన ‘దశావతారం‘ సినిమాలో ‘ఎంతో చిన్నది జీవితం‘ అనే పాట ఉండటానికి కూడా తెలుగుతో తనకున్న అనుబంధమే కారణమని వివరించారు. ఇక సింగీతం తరఫున అవార్డు అందుకోవడం గురించి చెబుతూ, తాను తొలిసారి ఆయన దర్శకత్వంలో నటించిన ‘సొమ్మొకడిది- సోకొకడిది‘ సినిమా నాటి రోజులు ఈ క్షణంలో గుర్తుకు వస్తున్నాయని అన్నారు. తన సినీ గురువు సింగీతం శ్రీనివాసరావుతో కలిసి 50 ఏళ్లుగా పనిచేస్తున్నానని, ఆయన తన సినీ కెరీర్‌లో కలిసిన అత్యంత యువ సీనియర్ అని కమల్ ప్రశంసించారు. భారతీయ సినిమాకు ఆరు దశాబ్దాలుగా ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డును అందజేశారు.



Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.